ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

31.7.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 55 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789

## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

నింగిలోకి దూసుకెళ్లిన ఉమ్మడి ఉపగ్రహం



04

ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన ' నిస్సార్ ' శాటిలైట్ నింగిలోకి దూసుకువెళ్లింది. బుధవారం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి జిఎస్ఎల్వి -ఎఫ్ 16 వాహక నౌక ఈ శాటిలైట్‌ను నింగిలోకి తీసుకువెళ్లింది.



# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్



02

## కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు

## అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**హైదరాబాద్ :** కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్

మిగతా 2 లో



## సీఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

పాదయాత్రతో పాటు పలు అంశాలపై చర్చ

## బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల కేసు



ఈడీ విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

.. వివరాలు 2లో



## గత యూపీఏ హయాంలో పాక్‌పై చర్యలేవీ

మోడీ మాత్రం దాడి చేసి భారత్ సత్తా చాటారు

రాజ్యసభ చర్చలో కేంద్రమంత్రి నడ్డా

.. వివరాలు 4లో



## సింధు జలాల నిలిపివేత యదాతథం

పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు అమలు చేస్తాం

రాజ్యసభలో కేంద్ర మంత్రి జైశంకర్ స్పష్టీకరణ

.. వివరాలు 4లో



## నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న

.. వివరాలు 4లో



03

## ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

నేడు తీర్పు వెలువరించే అవకాశం



02

## గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు



## ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

గోల్కొండ కోటలో పకడ్బందీగా ఏర్పాట్లు

అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.

## గురుకుల విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

సమస్యలపై చిత్తశుద్ధి లేని సీఎం రేవంత్ రెడ్డి

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆందోళన

02



# రష్యా తీరంలో భారీ భూకంపం

## రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు



సునామీ హెచ్చరికల జారీ

రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం

03



## రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం

జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం

ప్రజలను అప్రమత్తం చేసిన ఆయా దేశాలు

సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు

చైనాలోనూ వాతావరణ బీభత్సం.. భారీగా వర్షాలు

03

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్

మొదటి పేజీ తరువాయి

పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణ తో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయా ల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించా లని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించా లన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

## పాదయాత్రతో పాటు పలు అంశాలపై చర్చ

**హైదరాబాద్, జూలై 30 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు- సుదీర్ఘంగా చర్చించారు. 31వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై- ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు- ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టు-బట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు

## సవాళ్లు కాదు..యూరియా సరఫరా తెలుసుకోండి

## రామచంద్రరావుకు మంత్రి తుమ్మల హితవు



**హైదరాబాద్,జూలై30 :** రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వైఖరి మారడం లేదని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడు తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియ కుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ది కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటు-న్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు- తుమ్మల పేర్కొన్నారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని సూచన చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024-25 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు. కేంద్రం స్లపై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ఈడీ విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్



**హైదరాబాద్,జూలై30:** బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్టు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటు-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు- కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.

# ఈడీ అదుపులో మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్

**హైదరాబాద్, జూలై 30 :** మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. కళ్యాణ్ ఇంట్లో సోదాలు అనంతరం నేరుగా ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ మొయి-ినుద్దీన్ తోకలిసి అక్రమాలకు పాల్పడినట్లు- తేల్చారు. రూ. 700 కోట్లు- స్కామ్ జరగడంతో మనీ లాండరింగ్ కోణంలో విచారణ చేస్తున్నారు. ఈడీ కార్యాలయంలో కళ్యాణ్‌ను ప్రస్తుతం విచారిస్తున్నారు.మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీ కళ్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు కొనసాగాయి. కళ్యాణ్ ఇంట్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు.. నగదు లెక్కింపు మెషిన్లు తీసుకెళ్లిన ఈడీ అధికారులు లెక్కింపు చేపడుతున్నారు.. నగదుతో పాటు- పలు డాక్యుమెంట్లు- స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ



## గోల్కొండ కోటలో పకడ్బందీగా ఏర్పాట్లు

## అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,జూలై30 :** పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లో సీనియర్ అధికారులతో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయం తో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు-, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టు-కొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు.దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

## నేడు తీర్పు వెలువరించే అవకాశం

**న్యూఢిల్లీ,జూలై30 :** తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అనర్హతవేటు పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించనున్నది. స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేసే అంశంపై సర్వోన్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించనున్నది. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు జోక్యం చేసుకోవచ్చా? అనే అంశంపై ఇప్పటికే వాదనలు విన్నది. ఈ అంశంపై ఇప్పటికే సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. దాంతో తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఈ కేసులో గురువారం ఉదయం సీజేఐ ధర్మాసనం తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా పిటిషన్లపై సుప్రీంకోర్టు పలుసార్లు విచారణ జరిపింది. ఎమ్మెల్యేల అనర్హతపై తాజాగా తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల భవితవ్యం గురువారం తేలనున్నది. దాంతో రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.



# గురుకుల విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరం

## సమస్యలపై చిత్తశుద్ధి లేని సీఎం రేవంత్ రెడ్డి

## మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆందోళన



**హైదరాబాద్, జూలై30 :** తెలంగాణలోని గురుకుల పాఠశాలల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాలను వెంటాడుతున్న సమస్యలు, విద్యార్థుల నిరసనలపై ఆయన తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవిష్యత్ రోడ్డెక్కిందని సీఎం రేవంత్ రెడ్డిపై నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ పాలనలో గురుకుల విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కారు. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తమ సమస్యల పరిష్కారం కోసం గురుకుల పాఠశాలల విద్యార్థులు రోడ్లెక్కుతున్నారు అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గద్వాల జిల్లా అలంపూర్ మండలం పుల్లూరు గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో తాగునీరు రాక ఉప్పు నీరు తాగుతున్నామని, పురుగుల అన్నం తింటు-న్నామని, మరుగుదొడ్లు సరిగ్గా లేక బహిర్భూమికి పంట పొలాల్లోకి వెళ్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరడం కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనం అని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం బడిపిల్లల పాదయాత్రను కూడా బెదిరించి విద్యార్థులను డీసీఎంలో ఎక్కించి వెనక్కి తీసుకెళ్లడం కాంగ్రెస్ సర్కార్ నిర్బంధానికి నిదర్శనం. సంక్షేమ గురుకుల పాఠశాలల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసింది అని నిప్పులు చెరిగారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలో గురుకుల విద్యార్థులు 150 మంది కలుషిత ఆహారం తిని ఆస్పత్రి పాలయిన ఘటన మరవక ముందే పుల్లూరు విద్యార్థులు రోడ్డెక్కడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. గురుకులాల్లో సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. పుల్లూరు గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలపై ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
గురువారం 31 జూలై 2025 హైదరాబాద్


# గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

## హైదరాబాద్‌లో పలుచోట్ల ఈడీ దాడులు



**హైదరాబాద్,జూలై30 :** గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారు లు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం.

అసలు లబ్ధిదారులకు నిధు లు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారా లు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించి నట్లు రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

# అప్పులకోసం భూమి అమ్మేందుకు యత్నం

### ఆగ్రహించి తండ్రిపై కత్తితో దాడి చేసిన కొడుకు

**జగిత్యాల, జూలై 30 :** కర్కోటకుడిగా మారిన కొడుకు కన్న తండ్రినే దారుణంగా పొడిచేశాడు. 10 గుంటల భూమి కోసం ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో దారుణం చోటు-చేసుకుంది.. 10 గుంటల భూమి కోసం ఓ తనయుడు తండ్రిని కత్తితో పొడిచాడు. మండల కేంద్రానికి చెందిన లక్ష్మీనర్సయ్యకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు. చిన్న కూతురు వివాహానికి చేసిన అప్పులు తీరక పోవడంతో 10 గుంటల భూమిని అమ్మేందుకు ఆ తండ్రి సిద్ధమయ్యాడు. భూమి అమ్ముతున్నాడని రాజేందర్ తండ్రిపై కోపం పెంచుకున్నాడు. స్నేహితుడితో కలిసి తండ్రి లక్ష్మీనర్సయ్యపై గత రాత్రి కత్తులతో దాడి చేశాడు. లక్ష్మీనర్సయ్యకు కడుపులో 8 చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నర్సయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజ్యసభలో విపక్షం వాకౌట్

**న్యూఢిల్లీ, జూలై 30 :** ఆపరేషన్ సిందూర్‌పై జరుగుతున్న చర్చల్లో హోంమంత్రి సమాధానం ఇవ్వడాన్ని విపక్షాలు తప్పు పట్టాయి. అయితే ప్రధానమంత్రి పార్లమెంటుకు హాజరై కూడా రాజ్యసభకు ముఖం చాటేశారంటూ విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ప్రధాని సభకు హాజరై మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. నిరసనగా తిరిగి అమిత్‌షా ప్రసంగం కొనసాగించడానికి ముందు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో పలువురు విపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్,జూలై30 :** :శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.40 కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు పట్టు-కున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళా ప్రయాణికురాలి వద్ద 40 కిలోల గంజాయి ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. దీంతో ఆమెను అదుపులోకి తీసుకొని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి భారత్‌లోని వివిధ ప్రాంతాలకు నేరుగా విమాన సర్వీసులున్నా.. అనుమానం రాకుండా ఉండేందుకు ఆమె బ్యాంకాక్ నుంచి దుబాయ్ మీదుగా భారత్‌కు వచ్చినట్లు- అధికారులు తెలిపారు. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## సింధునదిలో పడ్డ ఆర్మీ బస్సు

**శ్రీనగర్, జూలై 30 :** జమ్ము కశ్మీర్ లోని గందేర్‌బల్ జిల్లాలో కుల్లాన్ వద్ద బుధవారం ఇండో టిబెటన్ బార్డర్ కు చెందిన బస్సు అదుపు తప్పి సింధు నదిలో పడిపోయింది. ఐటీబిపి కి చెందిన జవాన్లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకొచ్చేందుకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. బస్సులో ఉన్న ఐటిబిపి అధికారులంతా ప్రమాదం నుంచి బయటపడ్డారని అధికారులు చెప్పారు. అయితే బస్సులో ఎందరు ఉన్నారో తెలియలేదు. గాయపడిన డ్రైవర్‌ను సమీప ఆస్పత్రికి తరలించారు.



# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ

### ఇందిరమ్మ ఇళ్లలో వారికి ప్రాధాన్యం

### సిఎం దృష్టికి సమస్య తీసుకెళతా : మంత్రి వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్,జూలై30 :** తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటు-ందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హౌజింగ్ బోర్డులో భూములు బంగారమే

### ఎకరాకు రూ.65.34 కోట్లు పలికిన వేలం ధర

**హైదరాబాద్, జూలై 30 :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ మరోమారు వార్తల్లోకి ఎక్కింది. గతంలో ఇక్కడ ఏకంగా రెండు లక్షల వరకు గజం వేలంలో అమ్ముడయ్యింది. తాజాగా ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ.65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ పరిసరాల్లోని రాజీవ్ స్వగృహ గే-టె-డ్ కమ్యూనిటీ-ల్లోని ఫ్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.26కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దోబూచుటాల

### కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ వినోద్

**హైదరాబాద్, జూలై30 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో భాజపా, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ఈ విషయంలో రెండు పార్టీలు ఇంకా మోసం చేయాలని చూస్తున్నాయని అన్నారు. ప్రధాని మోదీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అనుకుంటే గంటలోపు బిల్లుకు ఆమోదం లభిస్తుందని పేర్కొన్నారు. శాసనసభ, మండలి బిల్లు ఆమోదించిన అంశంపైనే ఆర్డినెన్స్ సాధ్యం కాదని.. కాంగ్రెస్, భాజపాలు బీసీలను ఎందుకు మోసం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, చట్టసవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్‌లో చేరిస్తేనే న్యాయపరమైన రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రైవేట్ బిల్లు పె-÷-టటొ-చ్చు కదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ అడగరు, మోదీ చేయరు, అన్నట్లు- కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 243ఉలోని ఈ క్లాజ్‌కు సవరణ చేసినా కూడా బీసీ రిజర్వేషన్లు సాధ్యమవుతుందని వినోద్ తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉండి ధర్నాలు అంటూ డ్రామాలు చేయాల్సిన అవసరం లేదని, రాహుల్ గాంధీతో కలిసి వెళ్లి మోదీని అడగాలని సీఎం రేవంత్‌కు సూచించారు.



# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**ఖమ్మం, జూలై 30 :** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

## మహిళల పేదరిక నిర్మూలనకు కృషి

### సెర్ప్ ద్వారా పలు కార్యక్రమాలు అమలు

**హైదరాబాద్,జూలై 30 :** మహిళల పేదరికం నిర్మూలించేందుకు సెర్ప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని మంత్రి సీతక్క అన్నారు. మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించామని, వారి వడ్డీలను కూడా బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. మహిళా సంఘ సభ్యురాళ్లకి రూ.10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల రుణ బీమా కూడా అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదని, అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోందని అన్నారు. అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సర్వీస్ అథారిటీ- సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి, అదనపు డిజి మహేష్ భగవత్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు మానవ అక్రమ రవాణాపై పోరాడుతున్న ప్రముఖులను మంత్రి సన్మానించారు.

## ఆపరేషన్ సిందూర్ పేరెలా పెడతారు

### రాజ్యసభ చర్చలో జయాబచ్చన్ విమర్శలు

**న్యూఢిల్లీ,జూలై30 :** ఆపరేషన్ సిందూర్కు ఆ పేరు పెట్టడాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ, వెటరన్ నటి జయా బచ్చన్ బుధవారంనాడు రాజ్యసభలో ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడులో పలువురు మహిళలు సిందూరం కోల్పోతే మీరు ఆపరేషన్ సిందూర్ అని పేరెలా పెడతారని ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడిపై పెద్దల సభలో రెండో రోజు జరుగుతున్న చర్చలో జయా బచ్చన్ మాట్లాడారు. పహల్గాంలోని బైసరాన్ వ్యాలీలో ఏప్రిల్ 22న ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనలో పలువురు మహిళలు భర్తలను కోల్పోయి, నుదుట సిందూరానికి దూరమయ్యారని, అలాంటప్పుడు సిందూర్ అనే పేరు పెట్టడంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. దీంతో అధికార పార్టీ ఎంపీలు కొందరు జోక్యం చేసుకునే ప్రయత్నం చేయడంతో జయాబచ్చన్ సీరియస్ అయ్యారు. జయాబచ్చన్ పక్కనే కూర్చొన్న శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది ఒక దశలో జయాబచ్చన్‌ను శాంతపరిచే ప్రయత్నం చేశారు. దీంతో జయా బచ్చన్ ఆమెవైపు చూస్తూ తనను వారించవద్దన్నారు. జయాబచ్చన్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా మండిపడ్డారు. జయాబచ్చన్ మెండ్‌సైట్‌ను ప్రశ్నించారు.

## కాశ్మీర్‌లో మరో ఇద్దరు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, జూలై30 :** జమ్ముకశ్మీర్ లోని పూంచ్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హతమార్చిన రోజుల వ్యవధి లోనే ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఆపరేషన్‌కు శివశక్తి అని కోడ్ పేరు పెట్టారు. ఎదురు కాల్పుల్లో మృతి చెందినవారిని లష్కరే తొయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. డేగ్వార్ సెక్టార్‌లో మల్దీవాలన్ ఏరియాలో మంగళవారం రాత్రి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తుల కదలికలను గుర్తించినట్టు- భద్రతా బలగాలు పేర్కొన్నాయి. బుధవారం ఉదయం ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించ గానే ప్రతిఘటనగా తాము కాల్పులు చేపట్టామని భద్రతా దళాలు పేర్కొన్నాయి. బుధవారం ఆ ప్రాంతం గాలించగా ఉగ్రవాదుల మృతదేహాలు బయటపడ్డాయని చెప్పారు. మూడు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని , ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది ' అని ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్‌లో వెల్లడించింది. భారత్ లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టు-బెట్టినట్టు- జమ్ముకశ్మీర్ డీజీపీ నళినీ ప్రభాత్ ధ్రువీకరించారు.

## భారీ వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు అంతరాయం

**శ్రీనగర్, జూలై 30 :** కశ్మీర్‌లో భారీ వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే పహల్గాం, బల్తాల్ రూట్లను బుధవారం అధికారులు రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా జమ్ము నుంచి యాత్రకు వెళ్లే మార్గాన్ని కూడా గురువారం రద్దు చేయనున్నట్టు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున బల్తాల్, నున్వాన్ ఒదన్‌వారి స్థావర శిబిరాల నుంచి యాత్రను రద్దు చేయడమైందని , అలాగే భగవత్‌నగర్ నుంచి బల్తాల్, నున్వాన్ శిబిరాల నుంచి గురువారం కూడా యాత్రను రద్దు చేస్తున్నట్టు- డిపిఆర్ డివిజనల్ కమిషనర్ రమేశ్ కుమార్ వెల్లడించారు.

ప్రజా నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# రష్యా తీరంలో భారీ భూకంపం

సునామీ హెచ్చరికల జారీ
రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
అత్యవసర హెచ్చరికలు, సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం



**మాస్కో :** రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడు తున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశా రు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్వెడార్ లకు సునామి హెచ్చరి కలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్- కామ్చాట్స్కి నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కి ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

# గత యూపీఏ హయాంలో పాక్‌పై చర్యలేవీ

## మోడీ మాత్రం దాడి చేసి భారత్ సత్తా చాటారు

## రాజ్యసభ చర్చలో కేంద్రమంత్రి నడ్డా



**న్యూఢిల్లీ :** ముంబై పేలుళ్ల ఘటనను ఆర్‌ఎస్‌ఎస్‌తో కాంగ్రెస్ ముడిపెట్టడంపై కేంద్రమంత్రి నడ్డా మండిపడ్డారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆయన సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీ, వారణాసి, ముంబై ఉగ్రదాదులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇది అప్పటి ప్రభుత్వ అచేనత్వాన్ని చాటుతుందని అన్నారు. కానీ ఇటీవల ఆపరేషన్ సిందూర్‌తో కేవలం 22 నిమిషాల్లోనే పాక్‌పై ప్రతీకారం తీర్చుకుందని, ఇది ఆన్ రికార్డ్ అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్ ద్వారా పీఎం మోదీ ఇచ్చిన గట్టి స్పందన ఇంతవరకూ చరిత్రలోనే లేదని అన్నారు. ఆపరేషన్ సింధూర్, పహల్గాం ఉగ్రదాడిపై రెండోరోజైన బుధవారంనాడు రాజ్యసభలో కొనసాగిన చర్చలో నడ్డా మాట్లాడారు. ఆక్సాయ్ చిన్‌పై పార్లమెంటులో అప్పటి ప్రధాని నెహ్రూ చేసిన వ్యాఖ్యలను కూడా నడ్డా తప్పుపట్టారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను విడగొట్టిన ఇందిరాగాంధీకి మనం కృతజ్ఞతలు చెబుతున్నామని, కానీ సిమ్లా ఎగ్రిమెంట్‌తో 15,000 చదరపు కిలోమీటర్ల భూమిని పాక్‌కు కట్టబెట్టారని విమర్శించారు. అసలు విషయం ఇలా ఉంటే పాకిస్థాన్‌కు కేంద్రం లొంగిపోయిందంటూ తమను విమర్శించడం విడ్డూరమన్నారు. సాయుధ బలగాలకు రాజకీయ నాయకత్వం దిశానిర్దేశర చేయడం ఎంతో ముఖ్యమని నడ్డా పేర్కొన్నారు. 2005 ఢిల్లీ వరుస బాంబు పేలుళ్లు, 2006 వారణాసి ఉగ్రదాడి, 2006 ముంబై లోకల్ రైళ్లలో బాంబు పేలుళ్లు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇండియా-పాకిస్థాన్ మధ్య టెర్రర్ ట్రేడ్-టూరిజం కొనసాగాయని తప్పుపట్టారు. 2008లో అంత పెద్ద దాడి జరిగేతే ఆవిషయాన్ని కనీసం 2009 ఎస్‌సీఓ సదస్సులో ప్రస్తావించ లేకపోయారని అన్నారు. రక్తం-నీరు కలిసి ప్రవహించవని జైశంకర్, అణ్వస్త్రాల పేరుతో భారత్‌ను బెదిరించలేరని, ఉగ్రవాదానికి పాల్పడేవారికి- దానికి మద్దతిచ్చేవారికి తేడా ఏమీ లేదని ప్రధానమంత్రి మోదీ చాలా స్పష్టంగా పాక్‌కు వార్నింగ్ ఇచ్చారని నడ్డా తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో 370వ అధికరణ తర్వాత స్థానిక ఉగ్రవాదానికి తెరపడిందని నడ్డా తెలిపారు. 2010-14 మధ్య రాళ్లు రువ్వుడు ఘటనలు 2,654 చోటు-చేసుకున్నాయని చెప్పారు. అయితే గత మూడేళ్లుగా అలాంటి ఘటనలేవీ చోటు-చేసుకోలేదని అన్నారు. గత మూడేళ్లలో కశ్మీర్ లోయ మూతపడిన దాఖలాలు లేవని, ఇదంతా 370వ అధికరణ రద్దు ఫలితమేనని వివరించారు. ఉరీ సర్జికల్ దాడులపై మాట్లాడుతూ, ఉరీ దాడులకు పాల్పడ్డ వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని ప్రధాని ప్రకటించడం, కేవలం మూడు రోజుల్లో సర్జికల్ దాడులు విజయవంతంగా నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. 1947 తర్వాత పాక్‌కు ఇంత గట్టి సమాధానం ఇవ్వడం ఇదే ప్రథమమని చెప్పారు. ఇది మారుతున్న ఇండియా అని, రాజకీయ దృఢ సంకల్పం ఎవరికి ఉందో, ఏమి జరిగింతోందో అంతా చూస్తూనే ఉన్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాక్ వైఖరిని ఎండగడుతూ ప్రపంచ దేశాల్లో పర్యటించిన అఖిల పక్ష పార్టీలను ఆయన అభినందించారు.

## సింధు జలాల నిలిపివేత యదాతథం

**న్యూఢిల్లీ :** పాకిస్తాన్‌కు సింధూజలాల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టు-గా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్‌ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

## తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న

**న్యూఢిల్లీ :** నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం.

# రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం

**మాస్కో :** రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామినే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురు-స్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారు జామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వర దలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

### భారీగా ఎగిసిపడ్డ అలలు

సునామీ దెబ్బకు భారీ తిమింగలాలు తీరానికి కొట్టుకొచ్చి పడ్డాయి. రష్యా లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామీ జపాన్‌ను కూడా తాకింది. సముద్రంలో కల్లోలం తీవ్రతకు నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు తీరంలోకి విసిరేసినట్లు పడ్డాయి. జపాన్‌లోని చింబా తీరంలోని దృశ్యాలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఇప్పటికే రేడియేషన్ లీకేజీతో సమస్యాత్మకంగా మారిన ఫుకుషిమా డయిచీ అణుకేంద్రం నుంచి ఉద్యోగులను బయట సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఇప్పటికే జపాన్‌లోని పసిఫిక్ తీరంలో ఉన్న కొన్ని దీవులను సునామీ అలలు చేరుకొన్నాయి. టొకచాయ్ పోర్టులో 40 సెంటీమీటర్ల అలలు రాగా.. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు వచ్చాయి. దీంతోపాటు- థోకు, కాంటో ప్రాంతాల్లో కూడా భారీ అలలు కనిపించాయి. హన్సంకిలో 30 సెంటీమీటర్ల ఎత్తున అలలు వచ్చినట్లు- ఎన్‌హెచ్‌కే పేర్కొంది. ఇషినోమోకి పోర్టులో 50 సెంటీ-మీటర్ల అలలు వచ్చాయి. ఇక తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్న జపాన్ ఎయిర్ పోర్టులు కూడా సునామీ హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈశాన్య జపాన్‌లోని సెండాయ్ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఈ ప్రాంతానికి వచ్చే విమానాలను దారి మరల్చారు. జపాన్ తీరంలో, 2011 మార్చిలో 9.0 తీవ్రతతో వచ్చిన శక్తిమంతమైన భూకంపం భారీ సునామీకి కారణమయ్యింది. ఆ సమయంలో సముద్ర అలలు 130 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఎగిశా యంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ విపత్తులో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు- అంచనా. మరో 2500 మంది ఆచూకీ లేకుండా పోయింది. 1.20 లక్షల ఇళ్లు పూర్తిగా నాశనం కాగా, 2.7 లక్షల నివాసాలు దెబ్బతిన్నట్లు- అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంటు కూడా దెబ్బతింది. దీంతో ఆ కేంద్రం తీవ్రంగా దెబ్బతిని భారీగా రేడియేషన్ లీకైంది. దీంతో కొన్నేళ్లపాటు- ఈ ప్రదేశం మొత్తం కలుషితమైంది. దీనిని శుభ్రం చేయడానికి.. కలుషితమైన నీటిని శుద్ధి చేసి సముద్రం లోకి విడుదల చేయడానికి సుదీర్ఘకాలం పట్టింది. మొత్తం జపాన్ వద్ద శుద్ధి చేసినట్లు- చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు పోగుబడ్డాయి. వాటిని వివిధ దశల్లో శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి 30 ఏళ్లు పడుతుందని అంచనా. ఈ అణుజలాల్లో ట్రిటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం



**శ్రీహరికోట :** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన ' నిస్సార్ ' శాటిలైట్ నింగిలోకి దూసుకువెళ్లింది. బుధవారం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి జిఎస్‌ఎల్‌వి -ఎఫ్ 16 వాహక నౌక ఈ శాటిలైట్‌ను నింగిలోకి తీసుకువెళ్లింది. మరో 18నిమిషాల తర్వాత సూర్య అనువర్తిత కక్ష్యలోకి ప్రవేశించనుంది. భూమి కదలికలను నిశితంగా పరిశీలించేందుకు సుమారు రూ.11,200కోట్ల వ్యయంతో ఇస్రో, నాసా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నాసా, ఇస్రో కలిసి రూపొందించిన సింథటిక్ ఎపెర్చెర్ రాడార్ ఉపగ్రహం కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లు సమకూర్చింది. అలాగే భారత్ 90 మిలియన్ డాలర్లు కేటాయించింది. ఈ నైసార్ ఉపగ్రహం అత్యంత శక్తివంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఒకటిగా నిలిచింది. దాదాపు 2392 కిలోల బరువు గల ఈ ఉపగ్రహం.. జీఎస్‌ఎల్‌వీ బయలుదేరిన 18:59 నిమిషాలకు భూమి నుంచి 747 కిలోమీటర్ల ఎత్తులో విడిపోనుంది.

## దారితప్పిన మహిళా టీచర్ అరెస్ట్

**ముంబై :** విద్యాబుద్ధులు నేర్పాల్సిన మహిళ టీచర్ దారితప్పింది. ఓ విద్యార్థితో అసభ్యంగా ప్రవర్తించింది. దీంతో పోలీసులు అమెను అరెస్ట్ చేశారు. నవీ ముంబై ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 35 ఏళ్ల మహిళ టీ-చర్ ఓ మైనర్ విద్యార్థికి ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు- ఇతర సోషల్‌మీడియా అకౌంట్లకు అసభ్యకర సందేశాలు పంపించేది. అంతేకాక.. అతనికి సెమీ న్యూడ్‌గా కాల్స్ చేసేది. దీంతో సదరు విద్యార్థి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని చెప్పాడు. వాళ్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. టీ-చర్ ప్రవర్తన తమ కుమారుడి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపించినట్లు- ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు టీ-చర్‌ని అరెస్ట్ చేశారు. ఈ విద్యార్థితోనేనా.. లేక ఇతర విద్యా ర్థులతో కూడా ఇలాగే ప్రవర్తించేదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ

**చెన్నై :** ప్రముఖ సినీ నటి, భాజపా నాయకురాలు ఖుష్బూ సుందర్‌కు భాజపాలో ముఖ్యమైన పదవి దక్కింది. త్వరలో తమిళనాడు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీపరంగా ఆమెకు కీలక పదవిని కట్టబెట్టారు. తమిళనాడు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఆమె నియమితులయ్యారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదంతో కొత్త రాష్ట్ర వర్గాన్ని నియమించినట్లు- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14మంది నియమితులు కాగా.. ఈ జాబితాలో ఖుష్బూ సుందర్‌కు చోటు దక్కింది. అలాగే, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, రాష్ట్ర కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నయనార్ నాగేంద్రన్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసుకున్నారు. ఖుష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, భాజపా జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ- సభ్యురాలిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. వీటికి తోడు ఈ పదవి అదనంగా నిర్వహించనున్నారు.



# వన్ జీవీకి ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్

**ప్రపంచంలోనే రెండో స్పెక్యులేటివ్ లైఫ్ సైన్సెస్ ప్రాజెక్టుగా అవతరించిన సంస్థ**

**నిర్మాణ సామగ్రిలోనూ గణనీయంగా తగ్గించిన ఇంధన వినియోగం**

**నేటి సాక్షి, హైదరాబాద్:** హైదరాబాద్‌కు చెందిన యాక్టిస్ ప్లాట్‌ఫాం అయిన ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్.. జీనోమ్ వ్యాలీలో ఉన్న తమ లైఫ్ సైన్సెస్ క్యాంపస్ 1 జీవీకి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్ అందినట్లు ప్రకటించింది. ఈ సర్టిఫికేషన్‌ను వరల్డ్ బ్యాంక్ గ్రూపునకు చెందిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) అందించింది. ఇంధన సామర్థ్యం, నీటి ఆదా, తక్కువ కార్బన్ పదార్థాల వాడకం వంటి విధానాల ద్వారా ప్రపంచంలోనే అత్యంత సస్టెయినబుల్ లైఫ్ సైన్సెస్ ఆర్ అండ్ డీ ప్రాంగణాల్లో ఒకటిగా తన స్థానాన్ని 1 జీవీ సుస్థిరం చేసుకుంది. పరిశోధన, సృజనాత్మక కార్యకలాపాల కోసం వివిధ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు లీజు ఇవ్వడానికి ప్రత్యేకంగా డిజైన్ చేసిన 1జీవీ సంస్థ 44శాతం విద్యుత్, 79శాతం నీటిని ఆదా చేస్తోంది. నిర్మాణ సామగ్రిలోనూ ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించింది. దీంతో కర్బన ఉద్గారాలు తగ్గడమే కాకుండా దీర్ఘకాలంలోనూ నిర్వహణ పరంగా చాలా ఆదా అవడంతో పాటు ఈ ప్రాంగణం భవిష్యత్తుకు అనుకూలంగా ఉంటుంది. ఫార్మా, బయోటెక్, సీడీఎంఓ, మెడ్‌టెక్ సంస్థలకు తక్కువ ఖర్చుతో సమకూరుతుంది. ఈ సర్టిఫికేషన్‌తో 1 జీవీ సంస్థ ప్రపంచంలోనే రెండో స్పెక్యులేటివ్ లైఫ్ సైన్సెస్ సదుపాయాల ప్రాజెక్టుగా నిలిచింది. దాంతోఆటు ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్ పోర్ట్‌ఫోలియోలో ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్ పొందిన సంస్థ అయ్యింది. ఈ గుర్తింపును తొలుత జీనోమ్ వ్యాలీలోనే ఉన్న 3జీవీ అనే మరోర ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్ క్యాంపస్‌కు ప్రకటించారు. ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ ఫ్రేమ్ వర్కులో ప్రపంచంలోనే గ్రీన్ సర్టిఫికెట్ పొందిన స్పెక్యులేటివ్ లైఫ్ సైన్సెస్ సదుపాయాల ప్రాజెక్టుల్లో అది మొదటిది.

### ఈ ఏడాది చివరి నాటికి తొలి దశ పూర్తి

తన గ్రీన్ క్రెడెన్షియల్స్‌ను మరింత బలోపేతం చేసుకునేలా ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్ వారి నవీ ముంబై రీసెర్చ్ డిస్ట్రిక్ట్ (ఎన్‌ఎంఆర్ డిస్ట్రిక్ట్) ముంబై యొక్క మొట్టమొదటి, అతిపెద్ద ప్లాన్డ్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టమ్‌కు ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ ప్రీ సర్టిఫికేషన్ వచ్చింది. మొత్తం 2.5 మిలియన్ల చదరపు అడుగుల మేర అభివృద్ధి చేయాలని యోచించిన ఇందులో తొలిదశలో 4 లక్షల చదరపు అడుగులను 2025 చివరినాటికి పూర్తి చేస్తారు. దీంతో తుది ఎడ్జ్ సర్టిఫికేషన్ అందుతుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ మౌలిక సదుపాయాల్లో సుస్థిరతను సమీకృతం చేసేందుకు ఈ ప్రాంగణాలన్నీ కలిపి ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్ వారి మార్గదర్శకత్వాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన, పర్యావరణ అనుకూల వాతావరణాన్ని ఇవి సృష్టిస్తున్నాయి. ఈ సందర్భంగా యాక్టిస్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 'యాక్టిస్‌లో మేం నిర్మాణంలోను, నిర్వహణలోనూ సుస్థిరతకు పెద్దపీట వేస్తున్నాం. ఈ విషయంలో ప్రపంచంలోనే మొదటి, రెండో గ్రీన్ సర్టిఫైడ్ స్పెక్యులేటివ్ క్యాపంస్‌లుగా ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్‌కు లైఫ్ సైన్సెస్ రంగంలో ఐఎఫ్‌సీ ఎడ్జ్ సర్టిఫికెట్లు రావడం మాకు గర్వకారణం. భవిష్యత్తుకు అనుకూలమైన మౌలిక సదుపాయాలు,అవి కూడా అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా, వాతావరణానికి అనుకూలంగా ఉండాలన్న మా నమ్మకానికి ఇది ప్రతిబింబం' అని తెలిపారు. ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్ ఈఎస్‌జీ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫణి రామకృష్ణ మాట్లాడుతూ '1జీవీకి ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్ రావడం.. డిజైనింగ్, డెలివరీలలోని ప్రతి ఒక్క విషయంలో సుస్థిరతకు పెద్దపీట వేయాలన్న మా విధానానికి గీటురాయి. వచ్చే దశాబ్దం పాటు ఇన్నోవేషన్‌కు మా పోర్ట్‌ఫోలియో సిద్ధంగా ఉంది. ఇందులో పర్యావరణ అనుకూల పనితీరు, శాస్త్రీయ పురోగతి కలిసి సాగుతాయి' అన్నారు. యాక్టిస్‌లో సస్టెయినబులిటీ విభాగం డైరక్టర్ జేమ్స్ మాగోర్ మాట్లాడుతూ 'సస్టెయినబుల్ రియల్ ఎస్టేట్ రంగంలో కేవలం భారతదేశ లైఫ్ సైన్సెస్ మార్కెట్లోనే కాకుండా ఈ రంగంలో అంతర్జాతీయంగా కూడా ఆర్ ఎక్స్ ప్రొపెల్లెంట్ తనను తాను ఒక నాయకత్వస్థానంలో నిలబెట్టుకోవడం గర్వకారణం. అందుకు ఈ సర్టిఫికేషన్లే సాక్ష్యం. ఐఎఫ్‌సీ ఎడ్జ్ అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్లను మొదటి రెండు స్పెక్యులేటివ్ లైఫ్ సైన్సెస్ ప్రాజెక్టులు సాధించడం, ఈ రెండూ ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్ నుంచే రావడం అనేది సుస్థిరత దిశగా భవిష్యత్తును ఊహించే ఈ సంస్థ దృక్పథానికి నిదర్శనం. ఖర్చులు తగ్గించుకోవడానికి, వాతావరణ ముప్పును అధిగమించడానికి, భవిష్యత్తుకు అనుగుణంగా మరింత విలువైన ప్లాట్‌ఫాంను రూపొందించడానికి ఇదే కీలకమని మేం నమ్ముతున్నాం' అని చెప్పారు. మొత్తం 1.36 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న 1జీవీలో అన్ని రకరాల వార్మ్ షెల్ ల్యాబ్ స్పేస్‌లు, పరిశుభ్రమైన పరికరాలు, ఆర్‌అండ్‌డీకి సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు అన్నీ ఉన్నాయి. ఇవన్నీ భారతదేశ శాస్త్రీయ పురోగతిని సుస్థిర, గణనీయ మౌలిక సదు-పాయాలతో సాధికారం చేయాలన్న ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్ వారి లక్ష్యానికి ఉదాహరణలు.





## అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు

**సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్**

**నేటి సాక్షి, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ తొమ్మిదో రేషన్ సర్కిల్ పౌర సరఫరాల అధికారి శ్రీమతి చాముండేశ్వరి నేతృత్వంలోని పౌర సరఫరాల అధికారుల బృందం బుధవారం సితాఫలమండీ లోని ఎం.ఎల్. ఏ. క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ తో సమావేశమైంది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ పౌర సరఫరాల విభాగం కార్యకలాపాలను సమీక్షించారు. కొత్త కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని, అర్హులకు కార్డులు జారీ చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు.



## పేదల వైద్య సేవలకు సహకారం

**సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్**

**నేటి సాక్షి, సికింద్రాబాద్:** సికింద్రాబాద్ లోని తుకారం గేట్ కు చెందిన మక్కల లక్ష్మన్, లాలాపేట కు చెందిన షేఖ్ బషీర్, సితాఫలమండీ కి చెందిన మానేపల్లి సిద్దార్థ్ , ఉమ్మడి కమల లు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.6.80 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాలను సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో బుధవారం అందించారు. బీ.ఆర్.ఎస్. నేతలు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. లక్ష్మణకు రూ.2 లక్షలు, షేఖ్ బషీర్ కు రూ.2.50 లక్షలు, సిద్దర్థ్ కు రూ.30 వేలు, కమలకు రూ.2 లక్షల మేరకు ఎల్.ఓ.సి. పత్రాలను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అందించారు.

## ఆర్థిక ఇబ్బందులో ఆత్మహత్య



**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన పట్టణ కారు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బోడిగే (ఉంగురాల) శేఖర్ (60) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతోనే తిప్పాపూర్ లోని పిల్లిగుండ్ల మైసమ్మ ఆలయ సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి సంతానం లేదు. భార్య ఉంది. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## నిత్యాన్నదానానికి విరాళం.



**నేటి సాక్షి, వేములవాడ:** హన్మకొండకు చెందిన పావని – ప్రతాప్ దంపతులు రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానం ట్రస్ట్ కు రూ.లక్ష రూపాయి విరాళంగా బుధవారం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రవణ్ కుమార్, డొనేషన్ కౌంటర్ క్లర్క్ రుద్ర సమీరకు అందజేశారు. దాతలకు కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలిపారు.

## సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్

**నేటి సాక్షి, సిరిసిల్ల:** సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 16 పి.హెచ్.సి సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలలో 3 పి.హెచ్.సి లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని,మరో పి.హెచ్.సి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, గంభీర్ రావు పేట రూఫ్ దశలో ఉందని అధికారులు వివరించారు. సిరిసిల్ల జిల్లాకు మంజూరైన 16 సబ్ సెంటర్ల మంజూరు కాగా 5 సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థల సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్ తహసిల్దార్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి భూ సమస్యలను పరిష్కరించారు.



# దేశంలో 30% మందికి ఫ్యాటీ లివర్.. షాకింగ్ కారణాలివే!



ఫ్యాటీ లివర్ ఇప్పుడు అంటువ్యాధిలా తయారైంది. ఇండియాలో వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక తీవ్ర వ్యాధులకు కారణమవుతున్నాయి. AIIMS ఇటీవల నిర్వహించిన పరిశోధన ప్రకారం, భారత జనాభాలో దాదాపు 30% మంది నాన్–ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (NAFLD)తో బాధపడుతున్నారు. నిజానికి, ఆల్కహాల్ తాగితేనే కాలేయంలో కొవ్వు పేరుకుపోతుందని అనుకుంటాం. కానీ, NAFLD రావడానికి ఆల్కహాల్ కారణం కాదు. చెడు ఆహారపు అలవాట్లు, నిశ్చల జీవ–నశైలే ముఖ్య కారణాలు.

నేటి కాలంలో, నాన్–ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (NAFLD) ప్రమాదం చాలా పెరిగింది. పిల్లలలో కూడా ఈ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. సకాలంలో ఈ వ్యాధిని గుర్తించకపోతే ఫైబ్రోసిస్, సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి తీవ్ర సమస్యలకు దారితీయవచ్చు. భారతదేశంలో ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారం, స్వీట్లు తినే ధోరణి ఇటీవల బాగా పెరిగిపోవడమే ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమని AIIMS పరిశోధనలో తేలింది.

ఫాస్ట్ ఫుడ్, వేయించిన ఆహారాలు

కొవ్వు, అధిక కేలరీలు ఉన్న ఆహారాలు తినేవారి కాలేయంలో కొవ్వు చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది. స్వీట్లు, జంక్ ఫుడ్, స్టోరేజ్ ఫుడ్స్ అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఈ రోజుల్లో పిల్లలు, యువతలో ఈ అలవాట్లు సర్వసాధారణం అయ్యాయి.

**నిద్ర, ఒత్తిడి**

తగినంత నిద్ర లేకపోవడం లేదా ఎప్పుడూ ఒత్తిడికి గురయ్యే వ్యక్తుల హార్మోన్ల వ్యవస్థ చెదిరిపోతుంది. ఇది శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని పెంచుతుంది. ఇది నేరుగా కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. నిద్రలేమి, మానసిక ఒత్తిడి ఫ్యాటీ లివర్ పనితీరును మరింత దిగజార్చుతాయి.

**ఎవరికి ఎక్కువ ప్రమాదం**

అధిక బరువు ఉన్నవారు లేదా నడుము చుట్టూ కొవ్వు పెరిగిన వారిలో ఫ్యాటీ లివర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఊబకాయం శరీరంలోని కొవ్వు జీవక్రియను దెబ్బతీస్తుంది. ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోయేలా చేస్తుంది. పొట్ట చుట్టూ కొవ్వు ఉన్నవారికే ముప్పు ఎక్కువ.

**మధుమేహం, అధిక రక్తపోటు**

టైప్–2 డయాబెటిస్ లేదా అధిక రక్తపోటు ఉన్నవారి కాలేయంపై ఎక్కువ భారం ఉంటుంది. ఈ వ్యాధులు జీవక్రియ సిండ్రోమ్‌తో సంబంధం కలిగి ఉంటాయి. ఇది నేరుగా కొవ్వు కాలేయానికి కారణమవుతుంది. అందువల్ల, షుగర్, బీపీ ఉన్నవారు వారి లివర్ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

**ఎక్కువసేపు కూర్చునే వ్యక్తులు**

కంప్యూటర్ ముందు లేదా ఆఫీసులో గంటల తరబడి కూర్చొనేవారి శరీరం కేలరీలను బర్న్ చేయదు. దీంతో కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. వ్యాయామం లేకపోవడం వల్ల కాలేయ పనితీరు మందగిస్తుంది. ఇది ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

**నివారణ ఎలా?**

తగినంత నిద్ర పోవడం అవసరం. ఒత్తిడిని తగ్గించుకోండి బరువును అదుపులో ఉంచుకోండి చక్కెర, నెయ్యి, నూనె వంటి ఆహారాలను మితంగా తినాలి. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం చేయండి ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, పండ్లు, ఫైబర్ చేర్చుకోండి.



# తేనెటీగల విషం రొమ్ము క్యాన్సర్‌కు ఔషధం?

## తాజా అధ్యయనంలో సంచలన విషయాలు.!

తేనెటీగను ఇంగ్లీషులో హనీ బీ అంటారు. ఇవి పువ్వుల నుండి మకరందాన్ని సేకరించి తేనెను ఉత్పత్తి చేసే కీటకాలు. ఇవి సామాజిక జీవులు. ఇవి పెద్ద సమూహాలుగా తేనెపట్టులలో నివసిస్తాయి. తేనెటీగల్లో రకాలు కూడా ఉన్నాయి. రాణి తేనెటీగ, మగ తేనెటీగ, పనిచేసే తేనెటీగలు. తేనెటీగలు పువ్వుల నుండి మకరందం, పుప్పొడిని తింటాయి. తేనెటీగలు పర్యావరణానికి, వ్యవసాయానికి, మానవాళికి ఎంతో ఉపయోగపడతాయి. ఇవి తేనెను ఉత్పత్తి చేస్తాయి.

తేనెలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది సహజ స్వీటెనర్ మాత్రమే కాదు, యాంటీఆక్సిడెంట్లు, యాంటీమైక్రోబియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. తేనె రోగనిరోధక శక్తిని పెంచడానికి, గాయాలను నయం చేయడానికి, దగ్గు, గొంతు నొప్పిని తగ్గించడానికి సహాయపడుతుంది. కానీ, తేనెటీగ కుడితే, సాధారణంగా ఆ ప్రదేశంలో నొప్పి, వాపు, ఎరుపు ఏర్పడతాయి. కొందరికి తేనెటీగ విషానికి అలర్జీ ఉండడం వలన తీవ్రమైన ప్రతిచర్యలు కూడా రావచ్చు. అలాంటప్పుడు, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

అయితే, శాస్త్రవేత్తలు తేనె మాత్రమే కాదు.. తేనెటీగలు కుట్టడంలో ఉండే విషం కూడా ఓ శక్తివంతమైన ఔషధంగా పనిచేయగలదని తేల్చారు. తేనెటీగ విషం రొమ్ము క్యాన్సర్‌కు ఔషధంగా పనిచేస్తుందని తాజా అధ్యయనంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆస్ట్రేలియాలోని హ్యారీ పెర్కిన్స్ మెడికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు చేసిన అధ్యయనంలో, తేనెటీగల విషంలో ఉండే మెలిటిన్ అనే ఒక ప్రత్యేకమైన పదార్థం (పెప్టైడ్) రొమ్ము క్యాన్సర్ కణాలను తక్కువ సమయంలో నాశనం చేయగలదని తేలింది. ముఖ్యంగా ఇది ట్రిపుల్–నెగటివ్ రొమ్ము క్యాన్సర్ అనే అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్ రకాన్ని ఎదుర్కోవడంలో చాలా ప్రభావవంతంగా పనిచేసింది. ఈ రకం క్యాన్సర్‌ను చికిత్స చేయడం చాలా కష్టం.

**అధ్యయనంలోని ముఖ్యాంశాలు:**

మెలిటిన్ తక్కువ సమయంలో క్యాన్సర్ కణాల మెంబ్రేన్‌ను ధ్వంసం చేస్తుంది.

క్యాన్సర్ కణాల పెరుగుదల నియంత్రించే సిగ్నల్స్‌ను నిలిపేస్తుంది.

సాధారణ కణాలపై మెలిటిన్ ప్రభావం చాలా తక్కువగా ఉంటుంది, అంటే ఇది టార్గెట్‌గా క్యాన్సర్ కణాలపై మాత్రమే పని చేస్తుంది.

కీమోథెరపీ మందులతో మెలిటిన్‌ను కలిపి ఉపయోగిస్తే, మందులు క్యాన్సర్ కణాల్లోకి బాగా చొచ్చుకుపోయే అవకాశం ఉంటుంది.

ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో క్యాన్సర్ పెరుగుదల తగ్గినట్టు తేలింది.

ప్రపంచంలోనే అత్యంత ఆరోగ్యకరమైన పెర్త్‌లోని తేనెటీగల నుండి సేకరించిన విషం ఎక్కువ ప్రభావవంతంగా కనిపించింది. అదే సమయంలో, బంబుల్బీ తేనెటీగల విషం క్యాన్సర్‌పై ఎలాంటి ప్రభావం చూపలేదు.

**శాస్త్రవేత్తలు ఏమంటున్నారంటే?**

తేనెటీగల విషంలోని మెలిటిన్‌ను ఔషధంగా ఉపయోగించాలంటే ఇంకా మరిన్ని పరిశోధనలు అవసరమని చెబుతున్నారు. మోతాదు, భద్రత, దీర్ఘకాల ప్రభావాలు వంటివన్నీ పరిశీలించాల్సిన అంశాలేనని చెప్పారు. తేనెటీగల విషం సహజంగా లభించే శక్తివంతమైన ఔషధ పదార్థంగా భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే అవకాశం ఉందని ఈ అధ్యయనం సూచిస్తోంది. ఇది పూర్తిగా సక్సెస్ అయితే రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కొత్త యుగానికి నాంది కావచ్చన్నారు.

# మందార మొక్క.. ఆరోగ్యానికి అద్భుతమైన ఔషధం.!

ఆయుర్వేదంలో మందారను ముఖ్యమైన ఔషధ మొక్కగా గుర్తించారు. దీని ఆకులు, పువ్వులు, వేర్లు అన్నీ ఆరోగ్య ప్రయోజనాలకు ఉపయోగపడతాయి. అంతేకాకుండా, అనేక రకాల వ్యాధుల నివారణకు దీనిని ఉపయోగిస్తారు. అందంగా కనిపించే ఈ పువ్వు మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఇస్తుంది. ముఖం మీద ముడతలు తగ్గించడమే కాదు, జుట్టు రాలడం, చర్మ సమస్యలు, మధుమేహం వంటి అనేక వ్యాధులకు మందార మంచి పరిష్కారం.

**చర్మ సమస్యలు:**

చర్మంపై దద్దుర్లు, అలెర్జీ వంటి సమస్యలున్నవారు ఉదయం, సాయంత్రం 2%–%3 మందార పువ్వులు తినాలని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మాన్ని శుభ్రపరచి ఆరోగ్యంగా ఉంచుతుందని సూచిస్తున్నారు. ఋతుస్రావ సమస్యలతో బాధపడుతున్న స్త్రీలు.. మందార ఆకుల రసం ఉదయం, సాయంత్రం తాగితే ఉపశమనం కలుగుతుందని చెబుతున్నారు.

**జుట్టు సమస్యలు:**

చుండ్రు ఉన్నవారు మందార ఆకుల రసం తలపై రాస్తే చుండ్రు తగ్గుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. జుట్టు రాలే వారు లేదా బట్టతల బాధితులు మందార పువ్వులను నువ్వుల నూనెలో వేసి నెమ్మదిగా మరిగించి, ఆ నూనెను రాత్రి తలపై రాసుకుంటే మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.

**మధుమేహం:**

డయాబెటిస్ ఉన్నవారు మందార ఆకుల రసం తీసుకుంటే షుగర్ నియంత్రణలో ఉంటుందని, ఉదయం, సాయంత్రం ఆకు రసం అరగ్లాసు నీటితో కలిపి తాగితే ప్రయోజనకరంగా ఉంటుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

**కాలేయ ఆరోగ్యం**

మందార పువ్వులు రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి. మందార పువ్వులలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.మందార పువ్వులు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

**వివిధ రూపాల్లో**

మందార పువ్వును ఆయుర్వేదంలో వివిధ రూపాల్లో ఉపయోగిస్తారు. మందార పువ్వుల నుండి టీ తయారుచేసి తాగడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మందార పువ్వుల నూనెను జుట్టు, చర్మ సంరక్షణ కోసం ఉపయోగించవచ్చు. మందార పువ్వుల పొడిని ఆహారంలో కలుపుకొని తినవచ్చు లేదా ఇతర ఔషధాల తయారీలో ఉపయోగించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

**జాగ్రత్తలు:**

మందారను వాడే ముందు శుభ్రంగా కడగాలి.

రసాలు తీసుకునేటప్పుడు పరిమితి పాటించాలి.

మీరు గర్భవతిగా ఉన్నా లేదా తీవ్రమైన వ్యాధులు ఉన్నా, వాడకానికి ముందు డాక్టర్‌ను సంప్రదించండి.

మనకు దగ్గరలోనే ఉన్న ఈ సాధారణ మొక్కలో ఎన్నో ఆశ్చర్యకరమైన ఔషధ గుణాలు ఉన్నాయి. దాన్ని సరైన రీతిలో వాడితే ఆరోగ్యంగా ఉండటం ఖాయం!





25 శాతం వరకూ సుంకాలు..

# డెడ్‌లైన్‌కు ముందు భారత్‌కు ట్రంప్ వార్నింగ్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారతదేశంపై సుంకాల హెచ్చరికలు జారీ చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరపకపోతే, భారతీయ ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తామని ఆయన ప్రకటించారు. ఆగస్టు 1 గడువు ముందు రెండు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సుంకం ఇంకా ఖరారు కాలేదని అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ స్పష్టం చేశారు. ఈ అంశం భారత్–అమెరికా వాణిజ్య సంబంధాలపై మరోసారి చర్చనీయాంశంగా మారింది.

**ట్రంప్ బెదిరింపులు**

ట్రంప్ గతంలో డజనుకు పైగా దేశాలకు లేఖల ద్వారా సుంకాల హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఈసారి భారత్‌పై లిఖిత హెచ్చరిక మాత్రం ఇంకా జారీ చేయలేదు. గతంలో, ఏప్రిల్ 2న భారతీయ దిగుమతులపై 26 శాతం సుంకం విధించిన ట్రంప్, ఇప్పుడు 25 శాతం సుంకం విధించే అవకాశం ఉందని సూచించారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం గురించి చర్చించాలని, లేకపోతే కఠిన సుంకాలు తప్పవని ఆయన ప్రపంచ దేశాలను కోరారు. భారత్ మా స్నేహితుడు, కానీ వాణిజ్యంలో సరైన వైఖరి అవసరమని ట్రంప్ స్పష్టం చేయడం విశేషం

**భారత్-అమెరికా వాణిజ్య సవాళ్లు**

ట్రంప్ భారత్‌తో అమెరికా వాణిజ్య సంబంధాలను చాలా కష్టం అని అభివర్ణించారు. గత దశాబ్దంలో రెండు దేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా పెరిగినప్పటికీ, అమెరికా వస్తువుల వాణిజ్య లోటు రెట్టింపు అయిందని ఆరోపించారు. భారత్ విధిస్తున్న అధిక సుంకాలపై ట్రంప్ తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఫిబ్రవరి 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశానికి ముందు, భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. మోదీతో జరిగిన చర్చల్లో కూడా, మీరు మాతో సరిగ్గా వ్యవహరించడం లేదని సూచించారు.

**భారత్-అమెరికా లెక్కలు**

వాణిజ్య శాఖ డేటా ప్రకారం గత సంవత్సరం అమెరికా భారత్ నుంచి 87 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకోగా, భారత్ అమెరికా నుంచి 42 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. ఈ గణాంకాలు రెండు దేశాల మధ్య వాణిజ్య లోటును స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ అసమతుల్యతను సరిచేయడానికి ట్రంప్ సుంకాల ఆలోచనను ముందుకు తెచ్చారు.

**సమీపించిన గడువు**

ట్రంప్ గత కొన్ని నెలలుగా భారత్‌తో వాణిజ్య ఒప్పందం దాదాపు పూర్తయిందని చెబుతున్నారు. మే నెలలో, అమెరికా ఎగుమతులపై భారత్ సున్నా సుంకం విధించడానికి అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ వాదనను భారత్ తక్షణమే తోసిపుచ్చింది. ఆగస్టు 1 గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండు దేశాలు చర్చలను తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉంది.

ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలు..

# టీసీఎస్ లేఆఫ్స్ వేళ ఇన్ఫీ కీలక ప్రకటన




భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది కల్లా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12,200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేల దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది.


ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఓ జాతీయ మీడియాతో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 17 వేల మందికిపైగా ఉద్యోగులను నియమించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కంపెనీ ఎక్కువగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే భారీగా హైరింగ్‌కు సిద్ధమవుతున్నామని సీఈఓ తెలిపారు.

‘ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే 17 వేల మందికి పైగా నియమించుకున్నాం. మొత్తం 2025 సంవత్సరానికి 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని భావిస్తున్నాం. కృత్రిమ మేధస్సు , డిజిటల్ మార్పులు, తదితర రంగాల్లో ఇన్ఫోసిస్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టింది. ఇప్పటివరకు సంస్థ దాదాపు 2.75 లక్షల మంది ఉద్యోగులకు వివిధ స్థాయిల్లో డిజిటల్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చింది’ అని సీఈఓ వెల్లడించారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 31 జూలై 2025 హైదరాబాద్


# అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

**టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా • టెస్ట్ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా జడేజా • ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల**




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్‌లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు. కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ–20 2025 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్‌లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్‌లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డర్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో తన కెరీర్‌లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక, టెస్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్‌లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుజా టాప్–5లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హాజిల్‌వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 14వ ప్లేస్‌లో నిలిచాడు. టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్‌లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్–10 లో చోటు దక్కించుతున్నారు. యశస్వీ జైస్వాల్ 2





స్థానాలు దిగబాకి పదకొండో ప్లేస్‌లో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కివీస్‌కు చెందిన జాకబ్ డఫ్ఫే టాప్‌లో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి (3), రవి బిష్ణోయ్ (7) స్థానంలో నిలిచారు. టాప్–10లో వీరిద్దరూ టీమ్ ఇండియా బౌలర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు.



# నేడు భారత్, ఇంగ్లాండ్ కీలక టెస్టు

## భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా

### శార్దూల్ ఠాకూర్‌కు మొండిచేయి!? కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చేరే వకాశం

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ భారత్ ఓడిపోకూడదంటే నిర్ణయాత్మక చివరి టెస్టులో నెగ్గాల్సి ఉంటుంది. ఓవల్ టెస్టులో భారత జట్టు నెగ్గితే సిరీస్ 2–2తో డ్రా అవుతుంది. లేకపోతే సచిన్ టెండూల్కర్ – అండర్సన్ ట్రోఫీని భారత్ కోల్పోక తప్పదు. భారత క్రికెట్ జట్టు 5వ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. టెస్ట్ సిరీస్‌లో చివరి టెస్ట్ లండన్‌లోని ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది. చివరి టెస్టులో భారత జట్టులో ప్లేయింగ్ 11లో చాలా మార్పులు ఉండవచ్చు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో మరో బౌలర్ ఆడతాడని మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భావిస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరగనున్న 5వ టెస్టుకు వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11 టీమ్‌ను ప్రకటించాడు. మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో అన్షుల్ కంబోజ్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. నాల్గవ టెస్ట్‌లో ఆ పేసర్‌కు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. చివరి జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చాడు. అర్షదీప్ కనుక తుది జట్టులో అవకాశం దక్కించుకుంటే అతడి టెస్ట్ అరంగేట్రం అవుతుంది. ఇదే సిరీస్ లో ఇదివరకే సాయి సుదర్శన్, ఆకాష్ దీప్, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేశారు. సాయి సుదర్శన్‌కు జాఫర్ తన లిస్టులో నమ్మకంతో అవకాశం ఇచ్చాడు. అతను నాల్గవ టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే మొదటి ఓవర్‌లో డకౌట్ అయ్యాడు. సిరీస్ లో అరంగేట్రం మ్యాచ్ లోనూ తొలి ఇన్నింగ్స్ డకౌట్ తో మొదలుపెట్టాడు సాయి సుదర్శన్. వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం ఇవ్వలేదు. అవకాశం వచ్చినా శార్దూల్ ఠాకూర్ ప్రదర్శన కూడా అంత బాగోలేదు. అతను ఈ సిరీస్‌లో ఆడిన 2 టెస్ట్‌లలో కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు. మొదటి టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ లో అతను 3 ఇన్నింగ్స్‌లలో కేవలం 46 పరుగులు మాత్రమే చేశాడు. ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత జట్టు ఇప్పటివరకూ 15 టెస్ట్‌లు ఆడింది. వీటిలో ఇండియా కేవలం 2 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగా, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌లలో ఓడించింది. 1 మ్యాచ్‌లో భారత్ ఈ వేదికలో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. అయితే భారత్ ఇక్కడ ఏకంగా 9 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఇంగ్లాండ్ గడ్డ మీద భారత్ విజయాలు అంత తేలిక కాదని ఏ వేదిక గణాంకాలు చూసినా అదే చెబుతున్నాయి.

**వసీం జాఫర్ ఎంచుకున్న టీమ్ ఇండియా ప్లేయింగ్ 11**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్.

# కేకేఆర్ హెడ్ కోచ్ రాజీనామా

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్ తన పదవికి రాజీనామా చేశారు. బ్రెండన్ మెక్‌కల్లమ్ అనంతరం 2021లో కేకేఆర్ హెడ్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన చంద్రకాంత్ పండిట్.. ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ అందించాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ పూర్తిగా టీమ్ మెంటార్ గౌతం గంభీర్‌కు వెళ్లింది. అతను టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంతో చంద్రకాంత్ పండిట్ జట్టును నడిపించాడు. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో కేకేఆర్ దారుణంగా విఫలమైంది. విన్నింగ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను వదిలేసుకోవడం ఆ జట్టు కొంపముంచింది. అజింక్యా రహానే సారథ్యంలో బరిలోకి దిగిన కేకేఆర్ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. 14 మ్యాచ్‌లకు ఐదు మాత్రమే గెలిచిన కేకేఆర్ మరో ఏడింటిలో ఓడింది. మరో రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. రూ. 23.75 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్ దారుణంగా విఫలమయ్యాడు. అయితే వెంకటేశ్ అయ్యర్‌కు ఇంత ధర చెల్లించడం వెనుక చంద్రకాంత్ పండిట్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్ హెడ్ కోచ్‌గా వెంకటేశ్ అయ్యర్ ఆటను పండిట్ పర్యవేక్షించారు. ఈ కారణంతోనే అతను వెంకటేశ్ అయ్యర్‌ను భారీ ధరకు కొనుగోలు చేశాడు. వెంకటేశ్ అయ్యర్ ఐపీఎల్ 2024 సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసి జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ ఆ జోరును ఐపీఎల్ 2025 సీజన్‌లో కొనసాగించలేకపోయాడు. చంద్రకాంత్ పండిట్ పర్యవేక్షణలో 42 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ 22 విజయాలు సాధించి 18 ఓడింది. మరో 2 మ్యాచ్‌లు ఫలితం తేలలేదు. చంద్రకాంత్ రాజీనామా నిర్ణయాన్ని కేకేఆర్ ధృవీకరించింది. ఎక్స్‌వేదికగా అతనికి వీడ్కోలు పలుకుతూ ఓ పోస్ట్ షేర్ చేసింది. 'చంద్రకాంత్ పండిట్ జట్టును వీడేందుకు సిద్ధమయ్యారు. ఆయన పర్యవేక్షణలోనే కేకేఆర్ ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయాన్ని అందుకునేందుకు ఆయన చేసిన కృషికి మేం కృతజ్ఞులం. ఆయన



నాయకత్వం, క్రమశిక్షణ జట్టుపై చెరగని ముద్ర వేశాయి. ఆయన భవిష్యత్తు మరింత బాగుండాలని కోరుకుంటున్నాం.'అని కేకేఆర్ ట్వీట్ చేసింది. చంద్రకాంత్ పండిట్ స్థానాన్ని భర్తీ చేసే కొత్త హెడ్ కోచ్ ఎవరా? అనేది కేకేఆర్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇంగ్లండ్, కేకేఆర్ మాజీ కెప్టెన్ అయిన ఇయాన్ మోర్గాన్ కొత్త హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ కూడా కేకేఆర్ జట్టును వీడుతాడనే ప్రచారం జరుగుతుంది. అతని స్థానాన్ని ప్రస్తుత మెంటార్ డ్వేన్ బ్రావోతో భర్తీ చేయాలని కేకేఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ అవుట్!!

## ఐదో టెస్టు కోసం ఇంగ్లాండ్ జట్టు ప్రకటన



ఇంగ్లండ్ భారత్‌తో జరిగే ఐదో టెస్ట్ కోసం తమ ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. ఆశ్చర్యకరంగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ జట్టు నుంచి అవుట్ అయ్యారు. బెన్ స్టోక్స్ స్థానంలో ఓలీ పోప్ ఐదో టెస్ట్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ప్లేయింగ్ లెవెన్‌లో స్టోక్స్ స్థానంలో యువ స్టార్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్‌కు అవకాశం లభించింది. స్టోక్స్‌తోపాటు స్పిన్ ఆల్ రౌండర్ లియామ్ డాసన్ కూడా ఐదో టెస్ట్ నుంచి వైదొలిగాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరుగుతుంది. ఇంగ్లండ్ ఈ టెస్ట్ మ్యాచ్ కోసం నలుగురు ఫాస్ట్ బౌలర్లను తమ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చింది. ఇంగ్లీష్ జట్టులో ఒక్క స్పిన్నర్ కూడా లేకపోవడం కూడా ఆశ్చర్యకరం. అదే సమయంలో, భారత జట్టు ఈ మ్యాచ్‌లో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇంగ్లండ్ డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఐదో టెస్ట్ నుంచి దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరాడు. మొత్తం నలుగురు ఆటగాళ్లను ఐదో టెస్ట్ నుంచి తొలగించారు. ఇందులో ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, కెప్టెన్ బెన్ స్టోక్స్, స్పిన్ ఆల్ రౌండర్ జోఫ్రా ఆర్చర్ ఉన్నారు. వీరందరి స్థానంలో జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరారు.

ఐదో టెస్ట్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్– జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్.

భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జూలై 31న ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఆతిథ్య ఇంగ్లండ్ సిరీస్‌లో 2–1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి, ఒకవేళ ఈ టెస్ట్ డ్రాగా ముగిసినా సిరీస్ ఇంగ్లీష్ జట్టుకే దక్కుతుంది.

**5వ టెస్ట్ కోసం ఇంగ్లాండ్ ఆడే 11:**

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్ (కెప్టెన్),జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్టన్, జోష్ టంగ్

# ఆసియా కప్‌పై అభిమానుల ఆగ్రహం

ఆసియా కప్ 2025లో సెప్టెంబర్ 14న భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌పై పార్లమెంట్ నుంచి గల్లీ వరకు చర్చ జరుగుతోంది. అదే సమయంలో, సోషల్ మీడియా ద్వారా కూడా పాకిస్తాన్‌తో మ్యాచ్‌పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌లో జరిగే ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని ప్రజలు అంటున్నారు. భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌పై సోషల్ మీడియాలో పలు రకాల స్పందనలు వస్తున్నాయి, భారత్, పాకిస్తాన్ మధ్య ఆసియా కప్‌లో జరిగే మ్యాచ్‌పై ప్రజల్లో చాలా కోపం ఉంది. అంశ్ అనే యూజర్ బీసీసీఐపై విమర్శలు చేస్తూ తన ఎక్స్ ఖాతాలో, పొరుగు దేశం కారణంగా తమ వారిని కోల్పోయిన వారు భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ను ఎలా చూడగలరని రాశారు. మనం ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలి. ప్రసారం చేసేవారికి ఒక్క రూపాయి కూడా వెళ్ళకూడదు. ఒక యూజర్ తన ఎక్స్ ఖాతాలో, మనం అందరం భారత్–పాకిస్తాన్ మ్యాచ్ చూడకూడదని నేను అనుకుంటున్నాను అని రాశారు. ఈ యూజర్, మనం మ్యాచ్ చూడకపోతే వాళ్లకు డబ్బులు ఎలా వస్తాయి ఎలా సంపాదిస్తారో చూద్దామని కూడా రాశారు. గబ్బర్ అనే వ్యక్తి ప్రభుత్వం, ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ, భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌పై పార్లమెంటులో ఎవరూ మాట్లాడకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. అసదుద్దీన్ ఒవైసీ (లోక్‌సభ సభ్యుడు) మాత్రమే మాట్లాడారు. ప్రతిపక్షాల నుంచి ఏమీ రాలేదు. టోస్ట్ రెండు వైపులా వెన్న రాసినట్లు ఉంది అని విమర్శించారు. ఎక్స్‌లో, మరొక యూజర్ భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ట్యాగ్ చేస్తూ, మీరు నిజమైన దేశభక్తుడని మేము ఇప్పటివరకు అనుకుంటున్నాము, కాని భారత్ %జం% పాకిస్తాన్ ఆసియా కప్ మ్యాచ్‌పై మీ మౌనం మమ్మల్ని నిరాశపరిచింది. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? అని ప్రశ్నించారు. ఈ వ్యక్తి పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యుల బాధను వీడియో ద్వారా చూపించారు.

# పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు భారత్ నిరాకరణ

ప్రపంచ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) టోర్నమెంట్‌లో భారత్– పాకిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన సెమీఫైనల్ మ్యాచ్‌ను టీమిండియా బహిష్కరించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్– పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో భారత లెజెండ్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత్ జట్టు ఇది వరకే గ్రూప్ దశలోనూ పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. దీంతో ఆ మ్యాచ్‌ను నిర్వాహకులు రద్దు చేశారు.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...










## ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటిస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## రఘువంశీ స్టోరీ ఆధారంగా... హనీమూన్ ఇన్ షిల్లాంగ్ మూవీ

మేఘాలయలో హనీమూన్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఉదంతం ఆధారంగా బాలీవుడ్ సినిమా తీయనున్నారు. ఈ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని, అందుకే సినిమా తీసేందుకు తాము ఆమోదం తెలిపామని రాజా రఘువంశీ కుటుంబసభ్యులు చెప్పారు. బాలీవుడ్ దర్శకుడు ఎస్పీ నింబావత్ డైరెక్షన్‌లో 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరుతో సినిమా తెరకెక్కనుంది. షూటింగ్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు- చేస్తున్నట్లు- నింబావత్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ సినిమా తీసేందుకు సిద్ధమయ్యామన్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 80 శాతం చిత్రాన్ని ఇండోర్‌లో, 20 శాతం సీన్లు మేఘాలయలో తెరకెక్కిస్తామని తెలిపారు. అయితే నటీ-నటు-ల వివరాలను ఆయన ఇంకా వెల్లడించలేదు. ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ ఈ ఏడాది మే 11న సోనమ్ రఘువంశీని వివాహం చేసుకున్నాడు. కొత్త దంపతులు హనీమూన్ కోసం మే 20న మేఘాలయ వెళ్లారు. ఆ తర్వాత ఇద్దరూ కనిపించకుండా పోయారు. పదకొండు రోజుల తర్వాత పోలీసులు రాజా రఘువంశీ మృతదేహాన్ని లోయలో గుర్తించారు. పోలీసులు అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో రోడ్డు పక్కన దాబా వద్ద సోనమ్ రఘువంశీ ప్రత్యక్షమైంది. గుర్తుతెలియని వ్యక్తులు తనను కిడ్నాప్ చేస్తే తప్పించుకుని వచ్చానని పోలీసులకు తెలిపింది. అయితే విచారణలో సోనమ్ రఘువంశీ తన ప్రియుడితో కలిసి భర్త రాజా రఘువంశీని హత్య చేసిందని తేలింది. ఈ హనీమూన్ మర్డర్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.



## విజయ్ దేవరకొండ.. కింగ్‌డమ్ నేడు విడుదల



విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.

## మరోమారు రష్మిక-విజయ్ కాంబో

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ

సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎలాన్ చేస్తున్నారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# భోధనభ్యసనలో లైబ్రరీ పుస్తకాలను ఉపయోగించాలి

- తెలుగు ఉపాధ్యాయులు భోధనభ్యసనలో లైబ్రరీ పుస్తకాలను ఉ పయోగించాలి
- రాష్ట్ర పరిశీలకులు కటొాజ్వల మనోహరచారి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్లమండల మరియు కథలాపూర్ మండల తెలుగు ఉపాధ్యాయుల ప్రాథమికోన్నత స్థాయి పాఠశాల సముదాయ సమావేశం బుధవారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగింది. ఈ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంను రాష్ట్ర పరిశిలకులు కటొాజ్వల మనోహర చారి సందర్శించి, తెలుగు ఉపాధ్యాయులకు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ పి.భానుమూర్తి, నేరెల్ల రామకృష్ణ శాస్త్రీ తెలుగు ఉపాధ్యాయులు పాఠశాల భోధన టైంటేబుల్ లో లైబ్రరీ పిరియడ్ ను కేటాయించాలని, ప్రతి విద్యార్థి లైబ్రరీ లో ని పుస్తకాలపై అవగాహన కలిగిఉండాలని తెలిపారు. ప్రాథమి కోన్నత ఉపాధ్యాయులు బేస్లైన్ పరీక్ష ఫలితాలపై ప్రతి పాఠశాలలో జరిగిన విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు, విద్యార్థుల పాఠశాల వారి సామర్థ్యాలను గూర్చి చర్చించినారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు సి.హెచ్ కృష్ణ మోహన్ రావు,రిసోర్స్ పర్సన్ పి.భానుమూర్తి,నేరేళ్ల రామకృష్ణ శాస్త్రీ, సి.ఆర్.పి పి.గంగాధర్ మరియు కోరుట్ల, కథలాపూర్ మండలంలోని తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మండలం టిఆర్ఎస్ లో భారీగా చేరికలు

**కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక**



**నేటి సాక్షి రిపోర్టర్( ఎం సుధాకర్ గౌడ్ ) చేవెళ్ల న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి రోజురోజుకు బలం పుంజుకుంటోంది. బుధవారం చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల్ గ్రామానికి చెందిన 50 మందికిపైగా కాంగ్రెస్ , బీజేపీ నాయకులు, కార్యకర్తలు సీనియర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, నాయకులు గోనె కరుణాకర్‌రెడ్డి, శేరి రాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సబితారెడ్డి బీఆర్ఎస్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిపాల్, బీఆర్ఎస్ నాయకులు షేక్ ఆరిఫ్ మియా, గోనె మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో ఊరడి రాములు, గౌడిచర్ల రమేష్, గోనె మోహన్ రెడ్డి, జుకంటి గోవర్ధన్, కుమ్మరి శ్రీకాంత్, కమ్మరి మహేష్ చారి, ఊరడి అంజయ్య, బేగరి సతీష్, జొన్నాడ రమేష్, ఊరడి చిన్న రాములు, ఊరడి మల్లేష్, ఊరడి విట్టల్, పులకంటి నర్సింహులు, ఊరడి మహేందర్, గౌడిచర్ల జైపాల్, పి.బద్రి, మాదాగని ప్రవీణ్ గౌడ్, యంజాల మహేందర్ తదితరులు ఉనారు.

# పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు

- ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి
- భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట జూలై 30 :** పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణ కేంద్రంలోని శాసనపల్లి రోడ్డులో ఉన్న కాశీనాథేశ్వర కాలనీలో మంగళవారం కాలనీవాసులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే తప్పనిసరిగా అందరూ మొక్కలను నాటాలని కోరారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు తమ ఫౌండేషన్ ద్వారా మొక్కలు నాటడం, అవగాహన కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. అదేవిధంగా ఫౌండేషన్ సభ్యులు, కాలనీవాసులతో మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, చల్లా వెంకటేష్, నర్సింహ నాయుడు, శివరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్, నర్సింహ, శ్రీనివాస్, ఎం.సంతోష్, వెంకటరావు, నాగురావు, రాజప్ప గౌడ్, బస్వరాజ్, విశాక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందజేస్తాం

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్




**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 30 :** అర్హత కలిగిన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందజేస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెజ్జూర్ మండల కేంద్రంలో గల రైతు వేదికలో నూతన రేషన్ కార్డులు, సవరించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలనా కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం అనేక రకాల వ్యాపారాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్.టి.సి. బస్సులు, సౌర విద్యుత్ యూనిట్లు నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డు అందజేస్తామని, రేషన్ కార్డు ఉన్నవారికి ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెజ్జూర్ మండలానికి 32 నూతన రేషన్ కార్డులు జారీ, 985 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజావాణి కార్యక్రమంలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు వచ్చేవని, అర్హత కలిగి ఇంకా రేషన్ కార్డులు రానివారు, కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులను చేర్చేందుకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే సంబంధిత తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది విచారణ జరిపి అర్హులైన వారికి కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం నూతన రేషన్ కార్డుదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ మోహన్ రావు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్టు, రిమాండ్ కు తరలింపు

**మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి**



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 30, ( ఇమామ్ సాబ్ ) :**10 సంవత్సరాలు ఉన్న సొంత కూతురిపై అత్యాచారం చేసిన తండ్రిని మరికల్ పోలీసులు పట్టుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పూసల్ పాడు గ్రామానికి చెందిన కురువ కురుమయ్య అనే వ్యక్తి తాగిన మైకంలో 10 సంవత్సరాలు గల సొంత కూతురిపై అత్యాచారానికి పాల్పడ్డాడని డాక్టర్ల నిర్ధరణతో విషయం బయటపడింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. నిందితుడు తండ్రి కురుమయ్య పరారు కావడంతో బుధవారం పట్టుకొని నారాయణపేట జిల్లా కోర్టులో హాజరు పరచగా రిమాండ్ కు తరలించినట్లు మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మరికల్ ఎస్సై రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**జోగురాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**




**నేటిసాక్షి,నారాయణపేట. జూలై 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం పరిధిలో రాకొండ గ్రామానికి చెందిన జోగురాజు నిన్న అకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వి. నరహరి మృతిచెందిన జోగురాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ,5000లు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యం.రాజు జై సింహా రెడ్డి గాదం. వెంకట్ రాములు అంజి యాదవ్ నాగిరెడ్డి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై ప్రమాదకరమైన గుంత



**నేటి సాక్షి, కొడిమ్యాలజూలై:30 :**జగిత్యాల నుండి వేములవాడ వెళ్లే ప్రధాన రహదారి పై నిత్యం వాహనాలు నడుస్తూ ఉంటాయి. అలాంటిది నాచుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నడి రోడ్డుపై ప్రమాదకరమైన గుంత పడడంతో అసలే వర్షాకాలం కావడంతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డుపై ప్రయాణికులు కొండగట్టు వెళ్లే భక్తులకు కొత్తగా వచ్చే వాహనాలు వర్షంలో డ్రైవింగ్ చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటూ నారని ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తూ దీనికి సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి

**భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 30:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వాకిటి యాదమ్మ, దొబ్బలి గిరిజ, పర్వీన్ బేగం, లక్ష్మమ్మ, ఎద్దుల మాధవిల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇంట్లో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఏరుకొండ రవీందర్ గౌడ్

**హనుమకొండలో ఐదవ ఇన్స్టాలేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ.**



**నేటి సాక్షి ఆత్మకూర్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ దేశాయ్ ఆత్మకూర్ ఐదవ ఇన్స్టాలేషన్ కార్యక్రమం సోమవారం హనుమకొండలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. క్లబ్ అధ్యక్షుడిగా ఏరుకొండ రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నాగబండి శివప్రసాద్, కోశాధికారిగా బాదం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. సమాజ సేవే ధ్యేయంగా కలిగిన ఏరుకొండ రవీందర్ గౌడ్ అధ్యక్ష పదవికి ఎంపికవడం ప్రతి ఒక్కరినీ ఆనందింపజేసింది. ప్రజలకు సేవ చేయడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, నిరంతర కృషి ఇప్పటికే ఆయన్ను ఒక విశ్వసనీయ నాయకుడిగా ప్రజల్లో నిలబెట్టింది. పలు సేవా కార్యక్రమాల ద్వారా, సహృదయతతో నిరాడంబరంగా ముందుండి నడిచే వ్యక్తిగా ఆయనకు పేరుంది. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య (డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ ఎన్. సుధాకర్ రెడ్డి (ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ పి. హరికృష్ణ రెడ్డి (సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్), లయన్ సోమయ్య (జోన్ చైర్ పర్సన్), ఊరుకొండ రాజేందర్ (చార్టెడ్ ప్రెసిడెంట్), టీన్గిల్ కారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. క్లబ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, "సేవ చేసేందుకు ఇది ఒక మంచి వేదిక. సమాజంలో అవసరమైన ప్రతి వ్యక్తికి సహాయం చేయడమే మా లక్ష్యం. బృందంగా పనిచేసి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడతాం," అని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉత్తమ శ్రద్ధతో, అందరి ఉత్సాహభరిత సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. కొత్త నాయకత్వంతో దేశాయ్ ఆత్మకూర్ లయన్స్ క్లబ్ మరింత సేవా ప్రాధాన్యంతో ముందుకు సాగనుంది.

# గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి -జిల్లా వైద్యాధికారి**




**నేటి సాక్షి ఆత్మకూర్ :**ఈ రోజు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల పెద్దాపూర్ బాలికల పాఠశాలలో జిల్లా వైద్యాధికారి మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎ.అప్పయ్య సందర్శించారు. విద్యార్థినులకు ఆర్ బి ఎస్ కే పరకాల బి టీమ్ చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు.విద్యార్థినులకు హీమోగ్లోబిన్ టెస్ట్స్ పరిశీలించారు. సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను మరియు చికిత్సలను తెలియజేసారు.అదేవిధంగా వంటగది పరిశుభ్రతను, డార్మిటరీస్ , టాయిలెట్స్ మొదలగు వాటిని పరిశీలించారు. వంట చేసే వర్కర్స్ కి కూడా వైద్య పరీక్షలు చేయించి,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దామెర అనిత, ఏటీపీ చంద్రకళ డి డబ్ల్యు కవితా రాణి, హెచ్ ఎస్ అస్మ ఆర్ బి ఎస్ కే వైద్య బృందం డా. రవీందర్,డా. సంధ్యా రాణి మెడికల్ ఆఫీసర్స్, బోస్ బాబు, ఫార్మసిస్ట్ ఏఎన్ఎం కవిత తదితరులు అందరు పాల్గొన్నారు.

# కోర్టు భవనం కోసం భవన పరిశీలన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో నూతన కోర్టు భవనం కోసం స్థానికంగా ఉన్న పాత ఎంపీడీవో భవనాన్ని బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరిశీలించారు. దేవరకద్ర కు కోర్టు మంజూరు అయింది. ఈ సందర్భంగా కోర్టు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ఈ భవన పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
- వైద్య సదుపాయాలపై ఆరా
- వోడితల ప్రణవ్



**నేటి సాక్షి హుజూరాబాద్ :**హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఇప్పటికే ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని,అవి పనులు పూర్తి అయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శానిటేషన్,మెయింటినేన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని, రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.హాస్పిటల్ అభివృద్ధికి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు. గతంలో ఉన్న దానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని,డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని దీనిపై కలెక్టర్,డి.ఎం.హెచ్.వో తో మాట్లాడామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గుడి అభివృద్ధి దాతలు రజక సంఘ సభ్యులకు సన్మానం

- తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్



**నేటిసాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామం లోని మడేలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి దాతలు బేతెల్లి రాజేందర్ రెడ్డి పర్ల రాజు తెలంగాణ రజక సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి సమ్మరాజు రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి అనిల్ రజక సంఘ సభ్యులను తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ బుధవారం మడేలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ రజకుల ఆరాధ్య దైవమైన మడేలేశ్వర స్వామికి ప్రతి సంవత్సరం బోనాలు సమర్పిస్తామని రజక సంఘ సభ్యులు చెప్పడం చాలా సంతోషకరమని అన్నారు. మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి దాతలను రజక సంఘ సభ్యులను సన్మానించడం ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల ఆధ్యక్షుడు బేతేల్లి రాజేందర్ రెడ్డి ఎల్ఐసి లయన్స్ క్లబ్ మెంబర్ పర్ల రాజు తెలంగాణ రజక సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి సమ్మయ్య రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి అనిల్ రజక సంఘ సభ్యులు లింగంపల్లి లస్మయ్య లింగంపల్లి ధర్మయ్య లింగంపల్లి నరసయ్య లింగంపల్లి మారుతి లింగంపల్లి బెజ్జంకి నరసయ్య లింగంపల్లి నాగరాజు లింగంపల్లి అజయ్ లింగంపల్లి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- సమన్వయ కమిటీ సభ్యులు కునమల్ల రవీందర్



**నేటి సాక్షి ఆత్మకూర్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దామెర మండల సమన్వయ కమిటీ సభ్యుడు కునమల్ల రవీందర్ అన్నారు మండలంలోని సీతారాంపురం గ్రామంలో ప్రభుత్వం మంజూరు ఇచ్చిన ఇందిరమ్మ గృహాలకు లబ్ధిదారులైన అయినా బూస సారంగం కుశ అశోక్ భూస వెంకటేష్ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాన్యం ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గులు పోసి ప్రారంభించారు ప్రజా ప్రభుత్వ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను వెంటనే నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు నిర్మించిన వెంటనే బిల్లులు చెల్లిస్తున్నారని ప్రభుత్వం మంజూరు ఇచ్చిన లబ్ధిదారులందరూ వెన్ను వెంటనే ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల సుధాకర్, పంచాయతి సెక్రటరీ వెన్నెల, మాజీ ఉపసర్పంచి తుత్తూరు ముత్తయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు వీసం మల్లారెడ్డి , పెద్దిరాజు గుండెబోయిన రాజు, పెండ్లి విమల బూస ఎల్లమ్మ, మైల రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు పాల్గొన్నారు

# లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత సాఫ్ట్వేర్ శిక్షణ

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత సాఫ్ట్వేర్ శిక్షణ



**నేటి సాక్షి ఉప్పల్ జులై 30 :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత సాఫ్ట్వేర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) యుగంలో, నైపుణ్యాలు కలిగిన వారికి సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మరింత పెరుగుతాయి. లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ మన కళాశాల విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ ఉచిత శిక్షణను అందిస్తోంది. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, అని కోరారు. కళాశాల కెరీర్ గైడెన్స్, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఏ ఉద్యోగానికైనా కంప్యూటర్ నైపుణ్యాలు తప్పనిసరి. ఈ నైపుణ్యాలు లేకపోతే ఉన్నత చదువులు చదివినా ప్రయోజనం ఉండదు. వృత్తి, వ్యాపారం, లేదా ఉద్యోగం ఏదైనా, కంప్యూటర్ పరిజ్ఞానం అనేది కచ్చితంగా అవసరం. విద్యార్థులందరూ ఈ శిక్షణా తరగతులకు హాజరు కావాలి," అని పిలుపునిచ్చారు.కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ యమున మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగుతుంది. ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజూ హాజరై ఈ శిక్షణ ద్వారా ప్రయోజనం పొందాలి, అని సూచించారు.లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ సంజయ్ మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణకు బయట వేలాది రూపాయలు ఖర్చుఅవుతుంది. ఫౌండేషన్ అందిస్తున్న ఈ ఎం ఎస్ ఎక్సెల్ , పవర్ బి ఐ, పైథాన్ ప్రోగ్రామింగ్ , సైబర్ సెక్యూరిటీ , ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ కోర్సెస్ ఉంటాయని ఈ ఉచిత అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దేవరకద్ర మునిసిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతాం

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 30 :** మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి లబ్ధిదారులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాలు విదేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. ముఖ్యంగా దేవరకద్ర పట్టణంలో అండర్ పాస్ నిర్మించాల్సిన అవసరం ఉన్న అనాలోచితంగా, కమిషన్ల కక్కుర్తికి దేవరకద్ర పట్టణంలో రైల్వే బ్రిడ్జి నిర్మించి దేవరకద్ర పట్టణాన్ని రెండుగా చీల్చి దేవరకద్రను అధోగతి పాలు చేశారని గత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే గారు మండిపడ్డారు. దేవరకద్ర పట్టణంలో అండర్ పాస్ నిర్మించాలని గతంలో రైల్వే అధికారులను కలిసి విజ్ఞప్తి చేశామని, మరోసారి రైల్వే అధికారులతో మాట్లాడడం జరిగిందని, ఈ సందర్భంగా అధికారులు సమాధానం ఇస్తూ త్వరలో అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించిన సర్వేను పూర్తి చేస్తామని తెలియ జేశారన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం లో ఒక డిగ్రీ కాలేజ్ ను తీసుకు రాలేదని, హాస్పిటల్ ను నిర్మించలేదని, కోర్ట్ ను ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, వారం రోజుల్లో కోర్టు ఇక్కడికి రాబోతుందని అన్నారు. పారిశ్రామికంగా వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఇటీవల బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిటీ సంబంధించి అధికారులు స్థల పరిశీలన చేశారని త్వరలో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ఇక్కడ ఏర్పాటు అవుతుందన్నారు. 20 కోట్ల నిధులతో దేవరకద్ర మున్సిపాలిటీని అభివృద్ధి చేసి, దేవరకద్ర మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని కోరారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో పాటు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అదనపు తెలుగు,హిందీ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలి




**నేటిసాక్షి, రాయికల్ :** సర్దుబాటు, డిప్యూటేషన్ నియామకాల్లో రెండు వందలకు పైగా విద్యార్థుల సంఖ్య గల పాఠశాలలకు అదనపు తెలుగు, హిందీ, అన్ని సబ్జెక్టులకు పోస్టులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులు తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించారు. రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాల లో గురువారం రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల హిందీ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విరామ సమయంలో హిందీ ఉపాధ్యాయులందరు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులుకు వినతిప్రతం అందించారు. ప్రాథమిక పాఠశాల స్థాయి లో హిందీ నీ ప్రవేశపెట్టి తెలుగు, హిందీ పండితులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణీ, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పిఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, వసంతరావు, సయీద్ పాషా, జోంగోని రాజేశం, శంకరయ్య, నీలిమ, జంగిలి రాజేశం, కూరగాయల సురేష్, సుజాత, ధనలక్ష్మి, నారాయణ, రమేష్, గంగాధర్, మారుతి, నరహరి కాంప్లెక్స్ హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగిన దుకాణాల వేలం పాట



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలకు కమిషనర్ ఎన్.మౌర్య సమక్షంలో బుధవారం బహిరంగ వేలం పాట ప్రశాంతంగా నిర్వహించారు. కరంబాడి మార్గంలోని వినాయక సాగర్ వద్ద గల దుకాణ సముదాయం, వినాయక సాగర్ పార్కింగ్, ప్రవేశ రుసుము, గేమ్ జోన్, లీలా మహల్ వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ లోని గదులు, ఇందిరా మైదానం లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లోని దుకాణాలకు, శ్రీనివాసం ఎదురుగా గల షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించారు. కాగా వినాయక సాగర్ పార్కింగ్, ప్రవేశ రుసుము, గేమ్ జోన్ వేలం వాయిదా పడింది. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లోని దుకాణాలకు, శ్రీనివాసం ఎదురుగా గల షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాలకు, వైకుంఠపురం మార్కెట్ నందు గల దుకాణాలకు నిర్వహించిన వేలం లో ఎవ్వరూ పాల్గొనలేదు. ఈ బహిరంగ వేలం డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఆర్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత వార్షికోత్సవ మహోత్సవం ప్రారంభం

## వైభవంగా గణపతి పూజ



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో బుధవారం దేవాలయ 9వ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రతి ఏడాది అమ్మవారి వార్షికోత్సవ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా సాంప్రదాయ రీతిలో భక్తశ్రద్ధలతో ఈ మహోత్సవ పూజా కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకుడు హరిశంకర శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజా కార్యక్రమంతో అమ్మవారి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవాన్ని ప్రారంభించారు. అలాగే పుణ్యాహవచనం, రక్షాబంధన పూజా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అలాగే ఆదిత్యాయ నవగ్రహ మహా మండపారాధన, కలశ ఆరాధన, ఆవాహం మహా మంగళహారతి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మంత్రపుష్పం, వేద ఆశీర్వచనం లతోపాటు మహోత్సవ పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. విశేషోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి మాత అమ్మవారిని రకరకాల పూలు, వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా మస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థిని ఎంపిక



**నేటిసాక్షి, రాయికల్ :** ఇటీవల మెట్ పల్లి లో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న టి.అనూష షాట్పుట్అండర్ 16 విభాగంలో ప్రథమ స్థానం సాధించిందని పి.డి కృష్ణప్రసాద్ తెలిపారు. ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అనూష ఎంపికైనట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అనూషను ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, పి. డి.కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# చినుకు పడితే చిత్తడే

## నాట్యంగా మారిన నడక



**నేటిసాక్షి, రాయికల్ :** చినుకు పడితే చాలు రోడ్డంతా చిత్తడిగా మారుతుంది. నడిచేందుకు వీలు లేకుండా అవస్థలు ఎదురౌతున్నాయి, రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో పాత నర్సరీ కి వెళ్లే మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి బురదమయంగా మారింది. దాంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఈ కాలనీకి సిసి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## కళాశాల విద్యార్థులకు ఆవగహన




**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండల కేంద్రంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాలు, బెట్టింగ్ యాప్స్, మొబైల్ వినియోగంపైన విద్యార్థులకు జగిత్యాలకు చెందిన సైనిక్ గ్రూప్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలని, మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సేవించరాదని,. బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఇంచార్జ్ పంచతి బాలరాజు, ప్రిన్సిపాల్ తిరుపతి, మాజీ సైనిక అధికారి నూకల మల్లేష్, పోలీస్ కానిస్టేబుల్ మనోజ్, శ్రీ నేతాజీ యూత్ అధ్యక్షులు అస్లాం, నరేష్, మధు, రాజేందర్, వేణుగోపాల్, కే.శేఖర్, రాజశేఖర్, వినయ్, లెక్చరర్ బృందం పాల్గొన్నారు. ఈ సదస్సు ఆనంతరం ఇటీవలే ఆర్మీ నుండి రిటైర్డ్ అయిన మాజీ సైనిక అధికారి భూపతిపూర్ గ్రామానికి చెందిన నూకల మల్లేశం ఘనంగా సన్మానించారు.

# ఛాయ్ స్పాట్ ను ప్రారంభించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 30 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో బుధవారం చాయ్ స్పాట్ ను జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రారంభించారు. స్థానిక గౌడ ఫంక్షన్ హాల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన చాయ్ స్పాట్ సముదాయ ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శేఖర్ కు నిర్వాహకులు పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శేఖర్ యువసేన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నట్లు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ యువసేన నాయకుడు పెద్ద చింతకుంట వేణుగోపాల్ తెలిపారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# రాజశేఖర్ రెడ్డి మాపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాం

- ఎక్కడికి రమ్మంటారో చెప్పండి మేమే వస్తాం
- మాజీ కార్పొరేటర్లు చుక్క శివకుమార్ ,యాతం పవన్ కుమార్ యాదవ్.





**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లిలో ప్రభుత్వ భూమి కబ్జా అయిందని మూడు నెలల నుంచి పోరాటే ఓ పోరాట వీరుడా,ప్రెస్టేజ్ వెంచర్, స్టార్ట్ అయి మూడు ఏళ్లు అవుతుంది వైష్ణవ స్టార్ట్ అయి రెండేళ్లు అవుతుంది.వైష్ణవి వెంచర్ లో భూములు మొత్తం మీ మద్ది ఫ్యామిలీకి చెందినవి మీ బంధువులకు చెందిన భూములే కదా వాళ్ళని కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించుకోవాల్సింది కదా , ఐదుసార్లు కలెక్టర్ కి ,ఐదుసార్లు ఆర్డిఓ కి, ఐదుసార్లు ఎంఆర్ఓకి ,కంప్లైంట్ ఇవ్వడంలో మర్మం ఏమిటి.మేము వకల్త పుచ్చుకున్నామని అంటున్నావు అవును కృష్ణ రెడ్డి గురించి వకల్త పుచ్చుకున్నాము, మేము గ్రామం అభివృద్ధి గురించి వకల్త పుచ్చుకున్నాము ,మేము గ్రామంలో ఉండే పాఠశాల అభివృద్ధి గురించి వకల్త పుచ్చుకున్నాము,మేము గ్రామంలో ఉండే గుడి అభివృద్ధి గురించి వకల్త పుచ్చుకున్నాము.మేము కృష్ణారెడ్డి ని అడిగి సొంత నిధులతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేసినాము కానీ నీలాగా ఎప్పుడూ కూడా, మేము కంప్లైంట్లు చేసి గ్రామ ఉనికిని, గ్రామ అభివృద్ధిని కుంటుపడేటట్టు చేయలేదు.అవును వకల్త పుచ్చుకుంటే తప్పేముంది, ఆయన గ్రామంలో జరిగే అభివృద్ధి పనుల్లో అన్నింటిలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తారు.దేవుళ్ళ మీద ఒట్టు పెట్టడం, ఆ ఒట్టు తీసి గట్టు మీద పెట్టడం. నీకు అలవాటు మాకు అలవాటు లేదు.అందితే జుట్టు లేకపోతే కాళ్లు పట్టుకోవడం నీకు అలవాటు.ఒక ఎమ్మార్వోని, మహిళా అని చూడకుండా కంప్లైంట్ ఇచ్చిన గాని, నిద్రపోతుందని మాట్లాడుతావా? నీకు మహిళల పైన ఉన్న గౌరవం ఏంటో తెలియజేస్తుంది. నీ అసహనానికి నీ పిచ్చికి ఇది ఒక పరాకాష్ట.మీర్పేటలో ఉన్న కార్పొరేటర్ మామిడిపల్లిలో జరిగే కబ్జాల గురించి మాత్రం మాట్లాడొచ్చు, కానీ మామిడిపల్లి అభివృద్ధి గురించి అడిగితే మాత్రం అధికారం గుర్తుకొస్తుంది.మరి అభివృద్ధి చేయడం చేతగానప్పుడు ఎక్కడో ఉన్న మీర్పేట్ కార్పొరేటర్ వచ్చి ఇక్కడ మాట్లాడమేంటి మామిడిపల్లి గురించి ఏమి హక్కు ఉంది.మీర్పేట్ లో నీ డివిజన్లో వచ్చి మేము కంప్లైంట్ ఇస్తామా.నువ్వు మీర్పేట్ కార్పొరేషన్ నుంచి, బడంగ్పేట్ కార్పొరేషన్ కి వచ్చి కంప్లైంట్ ఇచ్చావు కదా,నీకు కబ్జాల పైన అంత బాధగా ఉంటే నిజంగా దమ్ము ధైర్యం ఉంటే ,పక్క మున్సిపాలిటీ ,జల్పెల్లి గ్రామంలో, జెల్పెల్లి చెరువు అంతా కబ్జా అయిపోయింది .నువ్వు చిన్న ఉన్నప్పుడు తిరిగిన చెరువు ,నువ్వు ఈత కొట్టిన చెరువు, పక్క గ్రామమే, నువ్వు రాజకీయం చేసిన ఊరు, మరి అక్కడ కూడా నువ్వు ,దయచేసి కంప్లైంట్ ఇవ్వు నీకు దమ్ము ధైర్యం ఉంటే.రాజశేఖర్ రెడ్డి మా యొక్క విన్నపం ఏంటంటే మామిడిపల్లి నిన్నటి వరకు ఒక శివారు గ్రామం ,ఈరోజు అభివృద్ధిలో హైదరాబాద్ తో పోటీ పడుతూ ముందుకు సాగుతున్నటువంటి ఒక గ్రామం, నీలాంటి చర్యల వల్ల ఇక్కడ ప్లాట్లు కొనేవారు ,అమ్మేవారు రియల్ ఎస్టేట్ పైన ఆధారపడి చిరు వ్యాపారం చేసే చిన్న కమిషన్ ఏజెంట్లు, రోడ్లమీద పడ్డుతారు. నీలాంటి పేపర్ స్టేట్మెంట్లు ఇవ్వడం వల్ల ,వీళ్ళ బతుకులు రోడ్ల పైన పడతాయి .వైష్ణవి వెంచర్లో మొత్తం మీకు సంబంధించిన బంధువుల భూములే కదా ఉన్నాయి. ఇంకొక విషయం నాకు కృష్ణ రెడ్డి ఎవరో తెలియదు, అసలు నాకు సంబంధం లేదు కృష్ణరెడ్డి తోటి, అంటున్నావు, కదా ,మరి నాకు కృష్ణ రెడ్డి ,తోటి ప్రాణభయం ఉంది వైష్ణవి యజమాన్యంతోటి ప్రాణభయం ఉందని కంప్లైంట్ ఎందుకు ఇచ్చారండి.మేము నీ పార్టీ గురించి గానీ నీ ధర్మం గురించి ఎప్పుడు మాట్లాడలేదు. నీకు మా ఎమ్మెల్యే ని విమర్శించే అర్హత లేదు.అయినా నిన్ను నిజాయితీ నిరూపించుకోమని ,నువ్వు మామిడిపల్లి విలేజ్ లో ఉన్న వెంచర్ల లో కాకుండా బాలాపూర్ మండలం లో ఎక్కడ ఉన్న వెంచర్లల్లో కూడా ముడుపులు ముట్టుకోలేదని ఒట్టు పెట్టమని, నిన్ను అనుమాన్ టెంపుల్ కి వెళ్ళమని, నువ్వు సత్యహరిశ్చంద్రుడివని నిరూపించుకోమని ఎవరు అడగలేదు.వారం రోజుల తర్వాత సెటిల్మెంట్ చేసుకొని వచ్చి చెవి కోసిన మేకల అరుస్తున్నావు,నీ గతమేందో, నువ్వేంటో గ్రామస్తులందరికీ తెలుసు, ఇకనైనా నోరు పారేసుకోకుండా,గ్రామ అభివృద్ధికి.సహకరించు.లేకపోతే నువ్వు ప్రస్తుతం ప్రెస్ కాలనీలో ఉంటున్నటువంటి ఇల్లు ఒక పేద బ్రాహ్మణులది గుంజుకొని కబ్జా పెట్టి ఇల్లు కట్టలేదా, అదేవిధంగా మామిడిపల్లి 110 సర్వే నెంబరు జల్పెల్లి గ్రామస్తులు వెంచర్ చేస్తుంటే వాళ్ళని అడ్డుకొని వాళ్ళ దగ్గర ముడుపులు తీసుకోలేదా, ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో , ప్రత్యర్థి పార్టీకి కీలక సమాచారం చేరవేసి, నేతల నుంచి రూ.25 లక్షలు తీసుకున్నట్టు స్థానిక నాయకులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో సీనియర్ నాయకుడితో గొడవ చేయలేదా,దేవతలగుట్ట వద్ద భూ వివాదంలో ప్రముఖ రియల్టర్ పై కోట్లు డిమాండ్ చేసి, ఉచితంగా గ్రానైట్ రాళ్లను తీసుకుని, 50 లక్షలకు సెటిల్మెంట్ చేసుకోలేద మామిడిపల్లి రంగనాయకుల కాలనీ దేవేందర్ నగర్ కాలనీలో నిరుపేదమని చెప్పి నిరుపేదల పైన పట్టాలు తీసుకొని, అవి తర్వాత అమ్ముకోలేదా ఇలా ఇంకా ఎన్నో అవినీతి చిట్టాలని బయట పెట్టాల్సినటువంటి అవసరం వస్తదని చెప్పి తెలియజేసుకుంటున్నాం.అయినా నువ్వు బుద్ధిమంతుడు నీతిమంతుడివి అయితే,మమ్మల్ని కూడా పిలిపించి, ఊరందరిని పిలిపించి , డబ్బు చాటి ఇప్పిచ్చి ,అందరికీ చెప్పి, అందరి సమక్షంలో ఒట్టు తినాలి ,ఏదో మంగళవారం నాడు హనుమాన్ టెంపుల్ కి వచ్చినట్టు వచ్చి, నాశనం అయిపోని అని , ఆడపిల్లలేక అర్ధనాదాలు చేస్తే దానికి అర్థం ఏమి ఉంటది .ఒక రాజకీయ నాయకుడు అంటే విమర్శకు ప్రతి విమర్శ చేయాలి అయినా నువ్వు పెడబొబ్బలు పెట్టుకొని శోకం పెట్టుకుని ఏడుస్తావేంటి ఇదెక్కడి న్యాయం.ఇది రాజకీయ నాయకుడి లక్షణం కాదు, నీకు రాజకీయ లక్షణాలు ఏ కోశానా కూడా లేవు.

# తండ్రిని కత్తితో పొడిచిన తనయుడు

**భూమి విక్రయిస్తున్నాడనే కోపంతో ఘాతుకం**

**నేటి సాక్షి, రాయికల్:** తమకు తెలియకుండా భూమిని విక్రయిస్తున్నాడనే కోపంతో తండ్రిపై కొడుకు కత్తితో దాడి చేసిన ఘటన రాయికల్ పట్టణంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ దాడిలో తండ్రిని 8 చోట్ల కత్తితో పొడవడంతో బాధితుడిని జగిత్యాల ఆనంతరం హైదరాబాద్కు చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని మత్తడి వాడకు చెందిన చిట్యాల లక్ష్మినర్సయ్య(53) అనే వ్యక్తిని అతని కుమారుడు రాజేంధర్ తన స్నేహితుడు అస్లాంతో కలిసి కత్తితో పొడిచి ఆనంతరం పోలీసులకు లొంగిపోయాడు. లక్ష్మినర్సయ్యకు ఇరువురు కూతుర్లతో పాటు కుమారుడు రాజేంధర్ ఉన్నారు. పెద్ద కూతురుకు పెళ్లయి విడాకుల వల్ల ఇంటి వద్దే ఉంటుంది. చిన్న కూతు-రుకు ఇటీవల వివాహమైంది. దాంతో అప్పుల పాలయ్యాడు. ఈ అప్పులు తీర్చుకునేందుకు తనకున్న 10 గుంటల భూమిని లక్ష్మినర్సయ్య అమ్మేందుకు ప్రయత్నించగా ఈ విషయం తెలిసి తమకు తెలియకుండా భూమిని విక్రయిస్తున్నాడనే కోపంతో రాజేంధర్ తన స్నేహితుడితో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

# సంతలో అమ్మకానికి అశ్వం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జరిగిన సంతలో ఓ వ్యక్తి అమ్మకానికి అశ్వాన్ని(గుర్రం) తీసుకువచ్చారు. ఈ విధంగా సంతలో అమ్మకానికి అశ్వాన్ని తీసుకురావడం ఇదే మొదటిసారి. మహబూబ్ నగర్ కు చెందిన అబ్దుల్ రషీద్ తన వద్దనున్న అశ్వాన్ని ఈ విధంగా అమ్మకానికి దేవరకద్ర సంతకు తీసుకువచ్చారు. దీంతో పశువులను కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి వచ్చిన చాలామంది అశ్వాన్ని ఆసక్తిగా గమనించారు. విక్రయించడానికి వచ్చిన పశువుల మధ్య ఓ అశ్వం కనిపించడం చూపరుల దృష్టిని ఎంతగానో ఆకట్టుకుంది

# మహిళలు స్వయం సమృద్ది సాధించాలి

**జగిత్యాల డిఆర్డిఓ రఘువరణ్**



**నేటిసాక్షి, రాయికల్:** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతి ఒక్క మహిళ స్వయం సమృద్ధి సాధించాలని జగిత్యాల డిఆర్డిఓ రఘువరణ్ కోరారు. రాయికల్ మండలం అయోధ్య, అల్లీపూర్ గ్రామాల్లో గురువారం పర్యటించారు. అయోధ్య గ్రామంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఫేష్ రికగ్నైజెషన్ సిస్టమ్ మొబైల్ అప్ ద్వార చేయూత పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా అల్లీపూర్ జిపిలో రోడ్కు ఇరువైపుల మొక్కలు నాటారు. ఆనంతరం ప్రభుత్వ రుణ సాయంతో ఏర్పాటు చేసిన గానుగ నూనె మిల్లు సందర్శించారు. వీరి వెంట ఎంపిడిఓ బింగి చిరంజీవి, ఎపిఓ దివ్య, ఎపిఎం రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురికి కడుపు నొప్పితో అశ్వసత



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 30** :నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ముగ్గురికి కడుపునొప్పితో అస్వస్థత గురయ్యారు. వైద్య సేవ నిమిత్తం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. దీంతో ఇద్దరికీ గ్లూకోస్ పెట్టి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ కరుణాకర్ రెడ్డి వివరించారు. మరొక బాలిక తండ్రులకు సమాచారం అందించారని తెలిసింది దీంతో తల్లిదండ్రులు మరికల్ పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించినట్లు తండ్రి నర్సింలు వివరించారు. గురుకుల పాఠశాల కు చెందిన అస్వస్థతకు గురైన ఇద్దరు విద్యార్థులు ఇందు, పరిమళ ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని డాక్టర్ కరుణాకర్ రెడ్డి వివరించారు. మరికల్ ప్రైవేట్ ఆస్పత్రిలో గురుకుల విద్యార్థిని మధుప్రియను చేర్పించడం జరిగిందని తండ్రి నర్సింలు వివరించారు.

# రిజర్వు ఫారెస్ట్ ను సందర్శించిన అడవి శాఖ మంత్రి

- రాష్ట్రమంత్రికి ఘన స్వాగతం పలికిన గుమ్మడవెల్లి మాజీ ఉప సర్పంచ్ జీవిత మహేందర్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఉన్నటువంటి రిజర్వు ఫారెస్ట్ ను సందర్శించిన అడవి శాఖ మంత్రి కొండా సురేఖ, తో పాటు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి స్టీల్ బాల్స్ తో మొక్కలు అధిక శాతం పెరగడానికి టీవీ9 మరియు పల్లవి గ్రూప్ స్కూల్స్ ప్రజలు భాగస్వామ్యంతో గుమ్మడవెల్లి గ్రామ ఫారెస్ట్ లో మొక్కలను పెంచడం కోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎక్కువ మోతాదు లో మొక్కలను నాటడం జరిగింది మొక్కలు నాటే ప్రాంతాలు అనుకూలంగా లేని ప్రాంతాలలో డ్రోన్ మరియు ఎలిఫర్తో సీడ్స్ వేద్దగాలి మొక్కలు పెరిగేలాగా కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లాగా చేస్తామని మంత్రి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆఫీసర్లు కందుకూర్ మండల్ సీనియర్ నాయకులు ఏనుగు జంగారెడ్డి కృష్ణా నాయక్ బొక్క జంగారెడ్డి, అందుకుల సత్యనారాయణ, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మాజీ పాండురంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్, ఎగిడి కృష్ణ రాకేష్ గౌడ్ సురేందర్ మండలాల్లోని వివిధ గ్రామాల నాయకులు పల్లవి గ్రూప్స్ విద్యార్థులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# అంగన్వాడి భవనానికి భూమిపూజ

**మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా శంకుస్థాపన**

- మేడపల్లి గ్రామంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన
- గ్రామీణ రవాణా అభివృద్ధికి శ్రీకారం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 30, ( ఇమామ్ సాబ్ ) :**పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి గారు పలు శంకుస్థాపనలు చేసి అభివృద్ధి పథంలో మరో ముందడుగు వేశారు.తిప్పడం పల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవనానికి భూమిపూజ చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి మెరుగైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో తిప్పడంపల్లి గ్రామంలో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి మంత్రి గారు శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.మేడపల్లి గ్రామంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన గ్రామీణ రవాణా అభివృద్ధికి శ్రీకారం చుట్టుతూ మేడపల్లి గ్రామంలో బీటీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ రోడ్డుతో స్థానికులకు రాకపోకల సౌకర్యం మెరుగవుతుందని మంత్రి గారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ పార్టీల కతీతంగా అర్హులైన లబ్ధిదారులకు అందించనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. నిరు పేదలకు గృహ కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రివర్యులు అన్నారు.ఈ కార్యక్రమాలలో టీపిసిసి కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శాఖలో మళ్లీ ఉద్యోగాలు ఇప్పించండి

- మీనాక్షి నటరాజన్ కలిసిన హౌసింగ్ అవుట్సోర్సింగ్ మాజీ ఉద్యోగులు
- రాష్ట్ర అధ్యక్షులు ఎం కుమారస్వామి



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఈరోజు హైదరాబాదులో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్ లో డాక్టర్" లుబనా సర్వత్, మేడం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, మేడమ్ ను కలిసి వారి సమస్యను క్షుణ్ణంగా వివరించినారు. గత ప్రభుత్వము గృహనిర్మాణ శాఖలో ఔట్సోర్సింగ్ ప్రాతిపదిగిన చేసిన ఉద్యోగులను గత కెసిఆర్ ప్రభుత్వము తొలగించినందున, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మాకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించాలని వారు ఈరోజు వరకు ప్రభుత్వానికి విన్నవించుకుంటూనే వస్తున్నారు . కానీ వారికి న్యాయం జరుగుతలేదు గత ప్రభుత్వం అన్యాయం చేసింది కానీ ఈ ప్రభుత్వం న్యాయం చేస్తా లేదని కూనంకుషంగా మేడం వివరించినారు ఇక్కడ సంబంధిత మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి ఇక్కడ ఉన్న మినిస్టర్లు మరియు ఎమ్మెల్యేలు ఉద్యోగ సంఘాలు, ఆయా వ్యక్తులు వీరిని తీసుకోమని లెటర్లు పెట్టిన కూడా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీసుకోవడం లేదు అని మేడం కూణం కుశంగా వివరించారు, వారు సానుకూలంగా విని మీ సమస్యను ప్లానింగ్ కమిటీ చైర్మన్ కిమరియు పిసిసి అధ్యక్షులు కి నేను ఇప్పుడే రాస్తున్న లెటర్ ను పంపిస్తున్న మీ సమస్య వాళ్ళు పరిష్కారం చేస్తారని చెప్పినారు, మీకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హౌసింగ్ ఉద్యోగులకు చెప్పినారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఔట్సోర్సింగ్ మాజీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు ఎం కుమారస్వామి కార్యదర్శి తిరుపతయ్య తోపాటు ఔట్సోర్సు హౌసింగ్ ఉద్యోగులందరు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల, సైబర్ నేరాల అనర్ధాలు పై అవగాహన

## చందోలు ఎస్సై మర్రి శివకుమార్



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పిట్టలవానిపాలెం) :** విద్యార్థులను జ్ఞానవంతంగా మరింత సురక్షితంగా చేయడమే, మా ఏకైక ఉద్దేశ్యం అని చందోలు ఎస్సై మర్రి శివకుమార్ అన్నారు.బాపట్ల జిల్లా మంతెనవారిపాలెం గ్రామం జడ్పీ హైస్కూల్ బుధవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జడ్పీ హైస్కూల్ నందు చందోలు ఎస్సై మర్రి శివకుమార్ అక్కడ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులతో మమేకమై వమాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను సైబర్ నేరాలు వల్ల జరిగే అనర్ధాలను, మహిళల రక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే శక్తి యాప్ గురించి తెలియజేసి వాటినుంచి ఎలా రక్షణ పొందాలి, వివరించి వారిని చైతన్యపరిచాలనే సదుద్దేశంతో కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం ద్వార వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మర్రి శివకుమార్ మాట్లాడుతూబీ పోలీస్ పరంగా మత్తుపదర్థాలు, సైబర్ క్రైమ్, మహిళల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన శక్తి యాప్ ఈ మూడు అంశాల మీద విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. మత్తుపదార్థల వినియోగం ప్రపంచానికి పెనుసవాలుగా మారిందని, ప్రస్తుత సమాజంలో నేరాలుపరంగా ఈ మధ్యకాలంలో ఎక్కువగా నమోదవుతున్న కేసుల్లో మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు కేసులు ఘననీయంగా పెరిగిపోయినాయి. ముఖ్యంగా యువత సరైనటువంటి మార్గంలో పడకుండా ఎక్కడైనా తప్పు త్రోవ పట్టినట్లయితే అది మీ యొక్క వ్యక్తిగత నష్టమే కాకుండా సమాజానికి కూడా చెడు జరుగుతుంది అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం విద్యార్థులను ఉద్దేశించి నిర్వహించడం జరుగుతుందని. యువత దేశ భవిష్యత్తుకు పునాదిలాంటి వారని, కొన్ని పాశ్చాత్య దేశాలు మత్తు పదార్ధాలు వినియోగానికి అలవాటు పడి దేశ వినాశనానికి పాల్పడ్డారని తెలియజేస్తూ, ఈ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను మీ యువత ద్వారానే ప్రజలకు, వివరించి వారిలో చైతన్యం తీసుకొని వచ్చి, వారిలో మార్పు తెచ్చి, విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు వారిలో అవగాహన ముఖ్యమని భావనతో అవగాహనా కల్పిస్తున్నాం అన్నారు.

# పర్యావరణం కోసం మొక్కలు నాటండి

- మనిషి మనుగడ చెట్లతోనే ఎందుకో చెప్పిన లక్ష్మారెడ్డి
- అటవీశాఖ మంత్రి కొండా రాక కోసం ఏర్పాట్లను పరిశీలించిన కె ఎల్ ఆర్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో...ఆరోగ్యమైన వాతావరణంతోనే మనిషి మనుగడ: కేఎల్ఆర్ అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్ విసిరిన కాంగ్రెస్ నేతలు పర్యావరణ సమతుల్యాత, వానలు, మనిషి మనుగడ కోసం ప్రతీ ఒక్కరూ చెట్లు నాటాలి- వాటిని పరిరక్షించాలని అటవీ శాఖమంత్రి కొండా సురేఖ అన్నారు. ఇవాళ మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీకి అనుకుని ఉన్న గుమ్మడవెల్లి అటవీ భూముల్లో సీడ్ బాల్స్ ను విసిరారు.కొండలు, గుట్టలు, దట్టమైన అడవుల్లో మొక్కలు నాటే పరిస్థితి లేనప్పుడు సీడ్ బాల్స్ నాటితే సీజన్ బట్టి చెట్లు పెరుగు తాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... టీవీ9 చెప్పటిన వనమహోత్సవ ఉద్యమం నిరంతరం కొనసాగాలని కోరారు. కాలుష్యం పెరగకుండా... ఆరోగ్యమైన వాతావరణం ఉండాలంటే చెట్లను ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత నాటాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. తన నియోజకవర్గం మహేశ్వరంలో వనమహోత్సవం నిర్వహించటం సంతోష మన్నారు లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో కందుకూర్, మహేశ్వరం మండల నాయకులు సహ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, మార్కెట్, దేవాలయ, ఇందిరమ్మ కమిటీల సభ్యులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు. (సీడ్ బాల్స్: బంకమట్టి, సేంద్రియ, రసాయన ఎరువులతో ప్రకృతి, వాతావరణ అనుకూల విత్తనాలతో తయారు చేస్తారు.)

# వైద్యుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తా

- కౌటాల మండలంలో RMP-PMP ఎన్నికలు ఘనంగా నిర్వహణమండల అధ్యక్షుడిగా ఆదే నాందేవ్ ఎన్నిక



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 30 :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో RMP-PMP సంఘం ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించినారు ఈ ఎన్నికలు జిల్లా గౌరవ అధ్యక్షులు జి.లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా.ఆదే నాందేవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జి.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సంఘంలికౌటాల మండలంలో RMP-PMP ఎన్నికలు ఘనంగా నిర్వహణ మండల అధ్యక్షుడిగా ఆదే నాందేవ్ ఎన్నిక కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో RMP-PMP సంఘం ఎన్నికలు శాంతియ-ుతంగా నిర్వహిం చినారు ఈ ఎన్నికలు జిల్లా గౌరవ అధ్యక్షులు జి.లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నిక ల్లో మండల అధ్యక్షునిగా ఆదే నాందేవ్.ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జి.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సంఘం ఐక్యతగా ముందుకు సాగాలి. సభ్యుల సమస్యల పరిష్కారానికి నూతన నాయకత్వం కృషి చేయాలి అని సూచించారు. మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆదే నాందేవ్ మాట్లాడుతూ సంఘానికి సేవ చేయడం నా ప్రథమ బాధ్యత. వైద్యుల సంక్షేమం కోసం నిబద్ధత తో పనిచేస్తాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు పాల్గొని కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యతగా ముందుకు సాగాలి.

సభ్యుల సమస్యల పరిష్కారానికి నూతన నాయకత్వం కృషి చేయాలి అని సూచించారు.మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆదే నాందేవ్ మాట్లాడుతూ సంఘానికి సేవ చేయడం నా ప్రథమ బాధ్యత. వైద్యుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు పాల్గొని కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త బైపాస్ ఏర్పాటు చేయండి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఎంపీ, ఎమ్మెల్యేల వినతి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 30 :** మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్లకు కొత్తగా బైపాస్ ఏర్పాటు చేయాలని బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే డీకే అరుణమ్మతో పాటు ఎమ్మెల్యేలు మహబూబ్ నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డిలు వినతి పత్రాలు సమర్పించారు. వాహనాల రద్దీ నేపథ్యంలో పట్టణ ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని మహబూబ్ నగర్ గుండా వెళ్లే జాతీయ రహదారి 167 నుంచి జాతీయ రహదారి 44 కలుపుతూ.. తిరిగి 167 కు అనుసంధానం అయ్యేలా జడ్చర్ల చుట్టూ బైపాస్ రోడ్డు నిర్మించాలని వారు మంత్రిని కోరారు. అలాగే మహబూబ్ నగర్ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగం పెంచాలని కూడా వారు మంత్రిని కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# వరిసాగులో మెలుకువలు పాటించాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :** వరి సాగులో రైతులు అప్రమత్తంగా ఉండి మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి వీరన్న అన్నారు.బుధవారం వేమనపల్లి శివారులో వరి పొలాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మహిళా రైతు కూలీలు వరినాటుతుండగా వారికి లోతు తక్కువ నాటాలని తక్కువ మొక్కలు నాటాలని ఖాళీ బాటలు వదలాలని సూచించారు.ఎరువుల యజమాన్య పద్ధతులు,తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వేమనపల్లి మండల మాజీ సర్పంచ్ తోకల రామచందర్,రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలో పాల్గొన్న కేఎల్ఆర్, భాస్కర్ రెడ్డి

## మహేశ్వరం మండలం లోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం శ్రావణమాసం సందర్భంగా శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# నేడు రేషన్ కార్డుల పంపిణీ

**నేటి సాక్షి,వేమనపల్లి :** మండలంలోని రైతు వేదికలో గురువారం రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ సంధ్యారాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉదయం10:30 గంటలకు నీల్వాయి రైతు వేదికలో మధ్యాహ్నం 1కి వేమనపల్లి రైతు వేదికలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, మండలంలోని నాయకులు,అధికారులు,లబ్ధిదారులు విధిగా హాజరుకావాలని కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
గురువారం
31 జూలై 2025

# ప్రకృతి వ్యవసాయ సాగు విధానంపై శిక్షణ

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలంలోని సి రామాపురం లో గల శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల ఆలయ ఆవరణలో సంఘ సభ్యులకు, ఆర్ వై ఎస్ ఎస్ కార్యకర్తలకు బుధవారం ఎస్ పి ఎం యు హెచ్ ఆర్ ఆడిట్ గుంటూరు ప్రధాన కార్యాలయ జండర్ డి.శ్రీకర్ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులను సంఘంలో చేరకమునుపు ఉన్న పరిస్థితులు, సంఘంలో చేరిన తర్వాత సంఘ ఉపయోగాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు విధానంతో కలిగే ప్రయోజనాలను తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలతో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యం చక్కగా ఉంటుందని చెప్పారు. అనంతరం క్యాడర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి, హెచ్ఆర్ వాణి, ఆర్ వై ఎస్ ఎస్ కార్యకర్తలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు



# దేవుడు ఉన్నాడు

## చీమలు శివలింగాన్ని ఏర్పాటు చేస్తున్నాయి



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 30 :** ప్రస్తుత శ్రావణమాసంలో చలిచీమలు శివలింగాన్ని ఏర్పాటు చేసే దృశ్యాన్ని బుధవారం వైరల్ అయింది. ఎందుకు దేవుడు ఉన్నాడని.... శ్రావణమాసంలో ఆ పరమేశ్వరుని పూజించాలంటూ... ప్రతి ఒక్కరు సెల్ఫోన్లో వాట్సాప్ లలో చలిచీమలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివలింగాన్ని దృశ్యం చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. పేట జిల్లాల్లో ఈ వాట్సాప్ వైరల్ అయిపోతుంది.

# మాజీ సీఎంను కలిసిన నాగార్జున,మధుసూదన్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల జిల్లా) జూలై30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని బాపట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెరుగ నాగర్జున పర్చూరు నియోజకవర్గం గాది మధు-సూదన్ రెడ్డి తాడేపల్లిలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం బాపట్ల జిల్లాలో పార్టీ యొక్క బలోపేతానిపై ఏ విధంగా వెళ్లాలో పార్టీ యొక్క జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలపై క్లుప్తంగా జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు. తదుపరి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు పార్టీ యొక్క విధివిధానాలతో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో విజయం డంక మోగించే విధంగా కార్యకర్తలను కలుపుకొని పార్టీ కార్యక్రమాలను చేస్తూ కూటమి ప్రభుత్వం పథకాలు చేస్తున్నామని విష ప్రచారాన్ని ,అడ్డకట్టు వేస్తూ ప్రచారం చేయాలని ఆయన సూచించారు.

# ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 30 :** ఆత్మకూర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహెమతుల్లా ను బుధవారం దేవరకద్ర మండల యువజన కాంగ్రెస్ నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చందు గౌడ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మండల పార్టీ అధ్యక్షుడిగా, మైనార్టీ అధ్యక్షుడిగా ఎన్నో ఏళ్లుగా పార్టీకి కష్టపడిన ఒక సామాన్య కార్యకర్తను గుర్తించి తన కష్టానికి ఫలితంగా మంత్రి వాకిటి శ్రీహరి ఆశీర్వాదంతో రహెమతుల్లా ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు చందు గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఫైనాన్షియల్ సర్వీసెస్ పై అవగాహనా సదస్సు




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం వాణిజ్య శాఖ నిర్వహించిన బిఎఫ్ఎస్ఐ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పెట్టుబడి అవగాహన కార్యక్రమంలో భాగంగా హెచ్ డి ఎఫ్ సి మ్యూచువల్ ఫండ్, ఖమ్మం బ్రాంచ్ రిలేషన్ షిప్ మేనేజర్ ఎం. హేమంత్నాగ్, సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్), మ్యూచువల్ ఫండ్స్ మరియు షేర్స్ ఇన్వెస్ట్ మెంట్ వంటి పెట్టుబడి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఫైనాన్షియల్ సర్వీసెస్ పై అవగాహన కలిగి ఉండాలని మరియు ఫైనాన్షియల్ ఇన్స్ట్రుమెంట్స్ లో ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్ లో ఫైనాన్షియల్ క్రమశిక్షణతో ఇన్వెస్ట్ చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వాణిజ్య శాఖ విభాగాధిపతి ఎం. శివకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తలెత్తకుండా పర్యవేక్షించాలి

- ప్రజావాణిలో వొచ్చిన ఫిర్యాదులను పక్షం రోజుల్లో పూర్తి చేస్తాం
- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎలాంటి యూరియా సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే "ప్రత్యేక ప్రజావాణి" కార్యక్రమంలో రెండవ వారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మరియు, పలు శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ సమస్యల పరిష్కారం కొరకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చేరుకొని ఫిర్యాదులు అందజేశారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధ దంపతుల వద్దకు నేరుగా ఎమ్మెల్యే వెళ్లి సమస్యలు ఆలకించి ఫిర్యాదును స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, ఫిర్యాదు దారులకు 15 రోజుల్లో సమస్యను పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాల కంటే ముందుగానే సాగునీటిని విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించు కుందన్నారు. ఎరువుల కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్ ధరలు వెళ్లకుండా, దుకాణదారులు రైతులను ఇబ్బందుల గురి చేయకుండా నిరంతరం సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. తమ సమస్య ఏదైనాప్పటికీ ప్రజావాణి కార్యక్రమం వద్ద ప్రత్యేక అప్లికేషన్లు సిద్ధంగా ఉన్నాయని, సమస్య చెప్తే దరఖాస్తులు వారే నింపి 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల్లో కూడా జవాబ ుదారితనం పెరిగి సామాన్యులకు మేలు జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేసేందుకే ఉన్నామని, ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జి ఎస్ ఎల్ వి-ఎఫ్16 రాకెట్ ప్రయోగం విజయవంతం

- నిసార్ ఉప గ్రహాన్ని నిర్ణీత కక్షలోకి ప్రవేశపెట్టిన షార్
- జి ఎస్ ఎల్ వి-ఎఫ్16 రాకెట్ ప్రయోగాన్ని కుటుంబ సభ్యులతో వీక్షించిన జిల్లా కలెక్టర్

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** శ్రీహరికోట ఇస్రో భారత అంతరిక్షంలో మరో మైలురాయిని చేరుకుంది. శ్రీహరికోటలోని షార్ నుంచి చేసిన 102 వ ప్రయోగం విజయవంతం అయ్యింది. సాయంత్రం 5.40 నిమిషాలకు జి ఎస్ ఎల్ వి - ఎఫ్ 16 రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. జి ఎస్ ఎల్ వి- ఎఫ్ 16 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు సంబరాలు అంబరాన్నంటాయి. ఈ



సందర్భంగా శాస్త్రవేత్తలను ఇస్రో చైర్మన్ డా. వి నారాయ-ణన్ అభినందించారు. ఈ ఉపగ్రహం వాతావరణ పరిస్థితులతో పాటు, సముద్రాల లోతు,మార్పులతో పాటు రక్షణ రంగాలకు కీలకంగా మారనుంది. ఈ రాకెట్ ప్రయోగాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత కీర్తిని ప్రపంచపటంలో ఉన్నత స్థానంలో నిలిపిన శాస్త్రవేత్తల సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్ షి, ఆర్ డి ఓ కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయి ఉద్యమాలు

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు
- బిసి రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ వ్యతిరేకం

**నేటి సాక్షి చేర్యాల :** బిసి బిల్లు విషయంలో బిజెపి బలహీన వర్గాలకు బద్ధ శత్రువుగా వ్యవహరిస్తుందని, బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ బిల్లుకు బిజెపి మోకాలు అడ్డుపతుందని బీసీ ప్రధానమంత్రి అని ప్రగల్భాలు పలికే బిజెపి ఎందుకు పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం రోజున సిద్దిపేట జిల్లా చేర్యాల, మద్దూర్, కొంరవెల్లి, ధూల్మిట్ట మండలాల రాజకీయ శిక్షణ తరగతులకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ విద్వేషాలు రెచ్చగొట్టి మతాలు, కులాల మధ్య సృష్టిస్తూ ప్రజల ఐక్యతను విడదీసి దేశ ఐక్యతను దెబ్బ తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో రైతాంగానికి యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర విద్వేశపూరితమైన మాటలతో, సమస్యలు పరిష్కారం చేయకుండా, యూరియా కొరత తీర్చకుండా యూరియా సమస్యను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరతను సృష్టించి లబ్ధిదారులను ఇబ్బందులు




పెడుతున్నారని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటంతో నానా ఇబ్బందులు పడుతిన్నారన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సర్వేలు యాత్రలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడురీ రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి, అత్తిలి శారద, దాసరి ప్రశాంత్, జాలిగాపు శిరీష, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల పార్టీ కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల పార్టీ కార్యదర్శి పోతిరెడ్డి రాజు నాయకులు తేలు ఇస్తారీ, బక్కిలి బాలకిషన్,పోలోజు శ్రీహరి, ఇపకాయల శోభ, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
31 జూలై 2025


# గట్టి కొప్పుల రాంరెడ్డి ఆశయాలను సాధించాలి

## వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్యే రంగన్న



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సిపిఎం సీనియర్ నాయకులు గట్టిగొప్పుల రాంరెడ్డి ఆశయాలను సాధించేందుకు కార్యకర్తలకు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గట్టి గొప్పల రామ్ రెడ్డి 6వర్ధంతి సందర్భంగా బుధవారం మండలంలోని తడకమ్మల గ్రామంలో ఆయన విగ్రహానికి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తడకమల గ్రామానికి సుదీర్ఘకాలంగా సర్పంచిగా పనిచేసి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, ప్రజా రవాణా విద్య వైద్య తరంగాలు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ఆస్పత్రులు నిర్మించారని చెప్పారు. మిర్యాలగూడ డివిజన్లో పార్టీ నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. నిత్యం పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గాన్ని కార్యకర్తలు ఆచరణలో అమలు చేసి ఆశయాలను నెరవేర్చాలని కోరారు. పేద ప్రజల కోసం నిరంతరం ఎర్రజెండానే పోరాటాలు చేస్తుందని అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండాకు అండగా నిలబడాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పరశురాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ సర్పంచ్, చినగని సైదమ్మ, వెంకటయ్య, సీనియర్ జర్నలిస్టు పుండరాచారి, నాయకులు చౌగాని వెంకన్న, పిల్లుట్ల సైదులు, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, గోవర్ధనా, రమణ రెడ్డి, అరుణ, కరిమున్నిసా, పులమ్మ, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

# యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి




- పోస్టర్ ఆవిష్కరించిన : వన్ టౌన్ సీఐ మోతిరామ్, టూ టౌన్ సిఐ సోమ నర్సయ్య

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ కోరారు. చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ను బుధవారం సాయంత్రం వన్టౌన్ సీఐ మోతిరామ్, టూ టౌన్ సిఐ సోమ నర్సయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ, నేటి సమాజంలో యువత చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని ప్రధానంగా గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా సెల్ఫోన్లో ఆయా యాప్ లలో బెట్టింగ్ వేసి డబ్బులను పోగొట్టుకుంటున్నారని తీరా అవమానాలు భరించలేక ప్రాణాలు తీసుకుంటున్నారని చెప్పారు. యువత చెడు అలవాటకు దూరంగా ఉండాలని ఉద్దేశంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రను చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 31న యువ చైతన్య సైకిల్ యాత్ర మిర్యాలగూడ మండలానికి చేరుకుంటుందని ఆయా గ్రామాలలో పర్యటించి రాత్రి మిర్యాలగూడలో బస చేస్తుందని తెలిపారు. ఆగస్టు 2వ తేదీన మిర్యాలగూడలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సభకు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. వన్టౌన్ సిఐ మోతీరా మాట్లాడుతూ యువత లో చైతన్యం తీసుకొ చ్చేందుకు డివైఎఫ్ఐ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుల్లో క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం, వదుద్ నాగేంద్రప్రసాద్, బాబునాయక్, పల్లా భిక్షం, వధుద్, నాగరాజు, మోహన్, తదితరులు ఉన్నారు.

# బీసీ హాస్టల్ను పరిశీలించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- సంక్షేమ హాస్టళ్లా.. సంక్షోభ హాస్టళ్లా..!
- గదుల్లో ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి..
- మంచినీరు.. మరుగుదొడ్లు లేవు..
- అపరిశుభ్రంగా వంట తయారీ గదులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకుని బస చేయడం కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాల్లో కనీస వసతులు కనిపించడం లేదని.. మారుమూల గ్రామాల్లో వుండే పిల్లలు ఇంటి వద్దనే ఉండి చదువుకోలేక.. ఆర్థిక వనరులు లేకుండా ఇబ్బందులు పడి దూరంగా వున్న పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేకపోతుండటంతో ప్రభుత్వం వసతి గృహాలను అందుబాటులోకి తెస్తే.. ఆ వసతి గృహాలను కూడా సరిగా నిర్వహించలేకుండా కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆరోపించారు. తిరుపతి రూరల్ మండలం తాటితోపు వద్దనున్న ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌ను ఆయన బుధవారం రాత్రి పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసియున్న పడక గదులను పరిశీలించారు. అనంతరం చదువుకోడానికి అవసరమైన హాలు లేకపోవడం, భోజనం తినడానికి ఏర్పాటు చేసియున్న డైనింగ్ హాలుకు కిటికీలు లేకుండా ఫ్యాన్లు తిరగకుండా వుండటంతో ఉక్కపోతతో పిల్లలు ఉక్కిరిబిక్కిరవడాన్ని గమనించారు. ఆ తరువాత వంట తయారీ గదిని పరిశీలించగా అక్కడ అపరిశుభ్రతను గమనించి ఇలాగైతే పిల్లలు ఎలా తింటారని ప్రశ్నించారు. అయితే రాత్రి భోజనంకు తయారు చేసి పప్పు, అన్నం, కోడిగుడ్డులను పరిశీలించిన ఆయన నాణ్యతగానే వున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తరువాత స్టోర్ రూమ్‌ను పరిశీలించి కోడిగుడ్డు, అరటిపండు, కాయగూరలు, బియ్యం, ఇతరత్రా వంట తయారీ సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు అందించే చిక్కీలను కూడా పరిశీలించారు. అనంతరం పిల్లలతో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్నానపు గదులు, మరుగుదొడ్లు సక్రమంగా లేవని, బట్టలు ఉతకడానికి సరిపడ స్థలం లేకపోవడం, చదవుకునేందుకు అవసరమైన హాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్టు పలువురు విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

### వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించండి...

యువగళం పాదయాత్రలో విద్యార్థుల కష్టాలు తెలుసుకుని విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చానని డబ్బా కొట్టుకునే విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ వసతి గృహాల్లో సంక్షోభం గురించి ఏం సమాధానం చెబుతారని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రశ్నించారు. విద్యా వ్యవస్థ బాగుచేయడం దేవుడెరుగు కనీసం వసతి గృహాల్లో సంక్షేమాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు పడుతున్న కష్టాలు కళ్లారా చూసి వసతులు కల్పించాలని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజక వర్గంలో చంద్రగిరిలోనే పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలో వున్న మిగతా సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చున్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వసతి గృహాల సంక్షేమం పూర్తిగా విస్మరించారని, పేద విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారన్న విషయం గుర్తించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసే చంద్రబాబు సర్కారు చిన్నగొట్టిగల్లు, భాకరాపేట వసతి గృహాల్లో సరైన మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. అక్కడి పిల్లలు మల విసర్జనకు బహిర్భూమికి వెళ్లకుండా చూడాలని, మౌళిక వసతులపై దృష్టి పెట్టకుండా ప్రచార ఆర్భాటాలకు కోట్లు ఖర్చు చేయడం మంచిదికాదని సూచించారు. అంతకు ముందు హాస్టల్ వార్డెన్ శ్రీదేవితో మాట్లాడిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి ఎంత మేరకు బిల్లులు రాలేదన్న విషయాలను కూడా తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో హర్షిత్ రెడ్డితో పాటు వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం నేతలు బి.ఓబుల్‌రెడ్డి, చెంగల్‌రెడ్డి, గూడూరు రఫి, భానుప్రకాష్‌రెడ్డి, యశ్వంత్, నక్కా హరిబాబు, శేషు, వెంకటరమణనాయక్, పార్థ సారథిలు వున్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పట్టుబడ్డ వాహనాలు వేలంపాట

**నేటి సాక్షి - లక్షెట్టిపేట,(రేగుంట ప్రసాద్) :** పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలకు వేలంపాట నిర్వహించామని మంచిర్యాల ఎక్సైజ్ సూపర్డెంట్ నందగోపాల్ పేర్కొన్నారు. 14 వాహనాలకు ప్రభుత్వం మద్దతు ధర 90 వేలకు గాను ఎక్సైజ్ వేలంలో పాల్గొన్నవారు. ముప్పై అయిదు వేలకు రూపాయలు అధికంగా పాట పాడి ఒక లక్ష ఈరవై ఐదు వేలకు14 వాహనాలు వేలంపాటలో పాడి తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షిట్టిపేట ఎక్సైజ్ సీఐ సమ్మయ్య ఎస్ఐ మౌనిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల అక్రమ రవాణాను నివారించాలి

## ఆశ్రిత కోఆర్డినేటర్ శోభారాణి.



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జులై 30 :** చిన్నపిల్లల అక్రమ రవాణాను నిరోధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆశ్రిత సంస్థ కోఆర్డినేటర్ శోభా రాణి అన్నారు. బుధవారం ప్రపంచ పిల్లల అక్రమ నివారణ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడలోని రైల్వేస్టేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యంలో పిల్లలను బడిలోకి పంపించాలని పనిలో చేర్చకూడదని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా మసులుకోవాలని పిల్లల అక్రమ రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1 0 9 8 కి ఫోన్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది లక్ష్మణ్ ఆశ్రిత సంస్థ సిబ్బంది కవిత ఝాన్సీ రమేష్ రాయుడు ధనమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజం

## టీజీబీ బ్యాంక్ మేనేజర్ శివ శంకర్



**నేటి సాక్షి,వేమనపల్లి :** ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని నీల్వాయి టీజీబీ బ్యాంక్ మేనేజర్ శివ శంకర్ అన్నారు.బుధవారం ఐకెపి ఎపిఎం ఉమారాణి కోటపల్లి మండలానికి బదిలీపై వెళుతున్నందున శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సమాఖ్యలో మహిళలకి విశేష సేవలు అందించి,ప్రజల మన్ననలు పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సాగర్,క్యాసియర్ సందీప్,ఐకెపి సీసీలు శివరాం,రాజారం,వీఓఎలు హమీద్,వెంకటి,సత్యం,తిరుపతి అశోక్,పాల్గొన్నారు.

# చెడు అలవాట్లకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు

## మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్




**నేటి సాక్షి చేర్యాల:** గవర్నమెంట్ జూనియర్ కాలేజ్లో మద్దూర్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి లిఅవగాహన కల్పించిన మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మరియు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
గురువారం
31 జూలై 2025

# నాచారం మెయిన్ రోడ్ లో యూ కె సినీ ఫ్లెక్స్ ప్రారంభం

- ముఖ్య అతిథులుగా తెలంగాణ సినిమా అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,

**నేటి సాక్షి ఉప్పల్ జులై 30 :** నాచారం మెయిన్ రోడ్డులో యూకే సినీ ఫ్లెక్స్ ను తెలంగాణ చలనచిత్ర టీవీ థియేటర్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు ఉదయ్ కుమార్ కు శుభకాంక్షలు తెలిపారు. హైదరాబాద్కు కొత్త సినిమా ప్రపంచం యూకే సినీప్లెక్స్ నాచారం! అత్యంత విలాసవంతమైన అనుభవం. వినోదానికి నూతన శిఖరం అని వారు తెలిపారు. నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళుతోంది నాచారం హృదయంలో నూతనంగా ప్రారంభమవుతున్న యూ కె సినీప్లెక్స్, ఒక విలాసవంతమైన 4-స్క్రీన్ మల్టిప్లెక్స్ ఇది కేవలం సినిమా థియేటర్ మాత్రమే కాదు ఇది ఓ అనుభూతి. అత్యాధునిక సాంకేతికతతో పాటు, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది అని మృదువైన సీటింగ్, ప్రీమియం రీక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలు, అటమోస్ సౌండ్, లేజర్ ప్రొజెక్షన్ సిల్వర్ స్క్రీన్లు ప్రతి అంశం ప్రేక్షకులను ఒక సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందించబడింది. దీనితో పాటు, లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్విచ్లు, డెజర్టు వంటి రుచికరమైన ఫుడ్ & బివరేజెస్



కూడా అందు బాటులో ఉన్నాయి అని వారు తెలిపారు. యూ కె సినీప్లెక్స్ నాచారం లో ఆగస్టు 31 నుండి ప్రజలకు అందుబాటులోకి రానుంది వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా విజయం కార్యకర్తల కృషి ఫలితం

## కార్యకర్తలను అభినందించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 30 :** మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన పాలకవర్గానికి మంత్రి శ్రీహరి శుభాకాంక్షలు రైతుల ప్రయోజనాలకు కట్టుబాటుగా పనిచేయాలని సూచన మండలానికి 4 సబ్‌స్టేషన్లు, షటిల్ కోర్ట్ మంజూరు అభివృద్ధిని ఆకర్షణీయంగా వివరించిన మంత్రి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం అంతా సమిష్టిగా కృషి చేయాలి మంత్రి పిలుపు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, య-ువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి గారు నేడు ఆత్మకూర్ మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఎండి రహమతుల్లా, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఇతర డైరెక్టర్లను మంత్రి గారు అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సాధికారతకు, వ్యవసాయ మార్కెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా, సమర్థవంతమైన మార్కెట్ వ్యవస్థ కోసం నూతన పాలకవర్గం నిష్టతో పనిచేయాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని స్పష్టం చేశారు.

### మంత్రి గారు మాట్లాడుతూ..

'ఈ వేదికపై మాట్లాడే అవకాశాన్ని నాకు కల్పించిన నా సైనికుల్లాంటి కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వారి కృషి అభినందనీయం" అని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్ని వివరిస్తూ .. ఆత్మకూర్ నుంచి రేగుచింత వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి జరుగుతోందని, మంజూరైన నాలుగు కొత్త సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరాలో మెరుగుదల కలుగుతుందని, మండల కేంద్రానికి షటిల్ కోర్టు మంజూరు చేయించామని వెల్లడించారు. "మీ ఓటుతో నేను గెలిచి, మీరు అడిగిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నాను. మీరు ఇచ్చిన ఆశీర్వాదం కారణంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయి," అని మంత్రి గారు ప్రస్తావించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి గారు, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ గారు, మాజీ ఎంపీ అజారుద్దీన్ గారు, రాజా సోంభూపాల్ దొర గారు, టీపీసీసీ కల్లు గీత సెల్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ గారు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి గారు, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి గారు, ఉమ్మడి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మండల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన లంచగొండి ఏఈఈ

## రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా జగిత్యాల జిల్లా కేంద్రంలో పట్టివేత



**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** అవినీతికి పాల్పడుతున్న లంచగొండి అధికారులు ఏ మాత్రం భయపడటం లేదు. నిత్యం ఏసీబీ దాడులు ఏదోకచోట జరుగుతూనే ఉన్నా.. లంచాలు తీసుకోవడం మాత్రం ఆపడం లేదు. కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారిని లంచాల పేరిట వేధిస్తూనే ఉన్నారు. సామాన్య ప్రజల నుంచి మొదలు పెడితే కాంట్రాక్టర్ల వరకు అందరి దగ్గర డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. పైసలు ఇస్తేనే పనులు చేస్తున్నారు. లేదంటే కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారు. తాజాగా జగిత్యాల జిల్లా కేంద్రంలో పంచాయతీ రాజ్ ఏఈఈ ఒకరు బుధవారం లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. లంచం ఖరీదు రూ. 10 వేలు మాత్రమే పంచాయతీరాజ్ శాఖ జగిత్యాల సబ్ డివిజన్ కార్యాలయంలో సంగెం అనిల్ కుమార్ ఏఈఈ ( విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ సెల్ )గా పని చేస్తున్నాడు. ఓ వ్యక్తి చేపట్టిన పనుల నాణ్యతను తనిఖీ చేసి, నివేదిక ఇవ్వడానికి ఏఈఈ రూ. 10 వేల లంచం డిమాండ్ చేశాడు. అందులో ఇప్పటికే రూ. మూడు వేలు తీసుకున్నాడు. అయితే బాధితుడు వేధింపులు భరించలేక ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఏఈఈ అనిల్‌కుమార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. బిల్లు క్లియరెన్స్ కోసమని.. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల కు చెందిన వెంకటేశం అనే కాంట్రాక్టర్ గతంలో చేసిన పలు పనులకు సంబంధించి క్వాలిటీ కంట్రోల్ క్లియరెన్స్ ఇచ్చేందుకు అనిల్ కుమార్ లంచం డిమాండ్ చేశాడు. 23 లక్షల పైచిలుకు బిల్లులకు గాను రూ. 18,000 డిమాండ్ చేయగా చివరకు పదివేలకు బేరం కుదుర్చుకుని అడ్వాన్స్ గా రూ. 3000 చెల్లించాడు. బాధితుడు ఆ తర్వాత ఏసీబీని ఆశ్రయించాడన్నారు. ఈ క్రమంలో మరో రూ. 7000 తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని ఏఈఈ అనిల్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పైసలు ఇస్తేనే బిల్లులు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టిన వారి నుంచి పంచాయతీ రాజ్ ఉద్యోగులు భారీగా డబ్బులు వసూలు చేస్తారనే ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలు చేసి నివేదిక ఇవ్వడానికి, బిల్లులు చెల్లించడానికి లంచం అడుగుతారనే విమర్శలు ఉన్నాయి. పనులకు సంబంధించి పర్సంటేజీ ఇస్తేనే కొందరు అధికారులు బిల్లులు మంజూరు చేస్తారని సమాచారం. భయపడకుండా ఫిర్యాదు చేయండి ప్రజలు అధికారులకు లంచాలు ఇవ్వొద్దని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. ఎవరైనా లంచం అడిగితే భయపడకుండా ఏసీబీకి ఫోన్ చేయాలని చెబుతున్నారు. 1064 టోల్ ఫ్రీ నంబర్ కు.. వాట్సాప్ నంబర్ 9440446106కు సమాచారం అందిస్తే అవినీతి అధికారుల పని పడతామని తెలుపుతున్నారు. ఏసీబీకి ఫిర్యాదు చేస్తే తర్వాత తమ పనులు కావేమోనని పలువురు భయపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు. ఎలాంటి భయం వద్దని, సదరు పని పూర్తయ్యే వరకు బాధితులకు ఏసీబీ అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# డ్రైనేజీ నిర్మాణానికి రూ.98లక్షల నిధులు మంజూరు

- రామాంతపూర్ శ్రీరామణపురం స్టమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.98లక్షల నిధులు మంజూరు
- కాలనీ ప్రతినిధులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**నేటి సాక్షి ఉప్పల్ జులై 30 :** రామంతాపూర్ శ్రీరమణపురం లో హెచ్ పి గోడౌన్ నుండి ఇరిగేషన్ నాలా వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ 98 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇప్పటికే ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే రామంతాపూర్ శ్రీరామణపురం లోని స్టమ్ వాటర్ డ్రైనేజీ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు కార్యక్రమంలో శ్రీరామణపురం కాలనీ



వాసులు పి రాఘవేందర్ లుకాస్, సత్తి రెడ్డి, పోలిశెట్టి సుధాకర్,జి పాండు,బొల్లి రాజు, సాయిబాబా, పూస శ్రీనివాస్ ఎన్ వి పాఠక్ బి ఆనంద్ కుమార్,టి నవీన్ కుమార్, పి సుధాకర్, రాజేంద్ర ప్రసాద్, మహేష్, సంతోష్ ,శ్రీకాంత్ రెడ్డి, కిషోర్, ఎస్ సంతోష్ దేవిడ్ పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత రచ్చకెక్కిన 'గోడ పంచాయతీ'

- దర్జాగా 'రోడ్డు కబ్జా'.!!
- 2015 లో.. 'బాధితుల' ఫిర్యాదును పట్టించుకోని మున్సిపల్ కమిషనర్
- 2025 లో..'కబ్జాదారుల' ఫిర్యాదుకు తలొగ్గిన ప్రస్తుత కమీషనర్
- విచారించకుండానే 'గోడ'కూల్చి వివాదానికి ఆజ్యంపోసిన వైనం





**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** 'రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా'..? సర్కారు సార్లు తలుచుకుంటే ఎలాంటి 'పంచాయతీ'అయినా నిమిషాల మీద 'రోడ్డె'క్కమంటే ఎక్కదా.? పదేళ్ల క్రితం దర్జాగా 'రోడ్డు-కబ్జా' చేసి బిల్డింగ్ కట్టుకుంటున్నారని కాలనీ వాసులు ఫిర్యాదు చేస్తే పట్టించుకోని 'మున్సిపల్ అధికారులు'.. ఇప్పుడు అదే 'కబ్జా'దారులు ఫిర్యాదు చేస్తే నిమిషాల మీద 'బాధితులు' కట్టుకున్న గోడను కూల్చేసి కొత్త 'పంచాయతీ'కి తెరతీయడంతో కోరుట్ల మున్సిపల్ పరిధిలోని రాంనగర్ లో వివాదాస్పదమైంది.!

### ఇంతకూ ఏం జరిగిందంటే.?


2015 లో రాంనగర్ కాలనీలో చీర్లవంచ లలిత అనే వారు రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేసుకున్నారు. ఆ సమయంలో వేసు. శ్రీనివాస్..కేలేటి. గంగారాం..బెజ్జారపు. హన్మాండ్లు.. తనుగుల. శంకర్ అనే వారు దక్షిణం వైపు వెళ్లే వీలులేకుండా రోడ్డు కబ్జా చేసి బిల్డింగ్ కట్టుకుంటున్నారని 13-05-2015 న అప్పటి మున్సిపల్ కమిషనర్ వాణికి ఫిర్యాదు చేశారు. కాగా..ఆనాడు అప్పటి మున్సిపల్ అధికారులు ఏమాత్రం స్పందించకుండా..కనీసం పరిశీలించడానికి కూడా రాకుండా ఉండిపోవడంతో ఆ కాలనీలో నివాసముండేవారు చేసేదేం లేక మౌనంగా ఉండిపోయారు.

### వాస్తు కోసం 'రోడ్డు'కావాలంట.!

ఆ తర్వాత కొద్దిరోజులకు ఆ ఇంటివారికి 'ఈశాన్యం వాస్తు' కలిసి రావాలని కబ్జా చేసిన రోడ్డులో ఉత్తరం వైపు నడవడానికి తమకే మాత్రం హక్కు లేకున్నా గోడను తవ్వి 'గేటు' పెట్టుకున్నారు. దీంతో ఆగ్రహించిన కాలనీవాసులు అప్పటి మున్సిపల్ కమిషనర్ పట్టించుకోలేదని..తాము దక్షిణం వైపు నడుస్తామంటే మీకు హక్కు లేదని పేర్కొన్న వారు ఉత్తరం వైపు గేటునెలా బిగించుకుంటారని..వీరు 'గోడ కట్టేసుకున్నారు'.!

### పదేళ్ల తర్వాత మళ్లీ 'గోడ పంచాయతీ'.!

ఇక ప్రస్తుతానికి వస్తే.. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ కు 'రోడ్డు కబ్జా' దారులు ఫిర్యాదు చేశారు. తాము నడవడానికి వీల్లేకుండా రోడ్డుకు అడ్డంగా కట్టుకున్న 'గోడ'ను కూల్చేయమని.! అదేంటో..పదేళ్ల క్రితం పట్టించుకోని ఇదే అధికారులు ఇప్పుడు 'యుద్ధ ప్రాతిపదికన' వచ్చి గోడ కూల్చేయడంపై అందరూ ఆశ్చర్యపోతున్నారు. దీంతో కాలనీలో కొత్త 'పంచాయతీ'కి తెరలేచింది. అంటే.. అధికారులు 'కబ్జాదారులకు'..' ఆక్రమణదారులకు'.. ఇష్టారీతిన ఇంటి నిర్మాణం జరుపుకుంటున్న వారికి వత్తాసు పలుకుతూ 'జేబులు' నింపుకుంటున్నారన్న 'వాదనలకు-బలం చేకూర్చినట్లైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కోరుట్ల మున్సిపల్ పరిధిలో వందల సంఖ్యలో 'వివాదాస్పద-ఫిర్యాదులుండగా'..అవేవీ దృష్టికి రాలేవు కానీ.. ఇప్పుడు ఈ 'రోడ్డు-పంచాయతీ' వ్యవహారం చినికి చినికి గాలివానగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయన్న వాదనలు వెల్లువెత్తుతున్నాయి.



### 'ఈ-గోడ వెనుక ఎవరున్నారు.!?

అయితే..ఉన్నఫలంగా 'గోడ కూల్చి'వేయడం వెనుక ఎవరో 'రాజకీయ పెద్దల-హస్తం' ఉండే ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల జేబులు తడిపి..తమ జేబులూ నింపుకునేందుకు 'ఏదో-మాస్టర్ ప్లాన్' వేసినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ 'కబ్జాదారుల' జేబుకి భారీగానే చిల్లు పడింది కాబట్టే 'పదేళ్ల-తర్వాత-గోడ' కూలిందన్న ముచ్చట్లు జోరుగా వినిపిస్తున్నాయి. చూడాలి ఎవరి 'హస్త'వాసి ఎలా ఉంటుందో..అసలే రానున్నవి 'మున్సిపల్ ఎన్నికలు' ఎవరి కొంపముంచనున్నాయో.!!